# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 162 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 03 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## జగన్ విమాన ప్రయాణ ఖర్చులపై మంత్రి నారా లోకేశ్ స్పందన

మాజీ సీఎం జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు

విమాన ప్రయాణాల కోసం రూ.222 కోట్లు ఖర్చు చేశారని ఆరోపణ

ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ విలాసాలకు పోయారన్న లోకేశ్

ఏపీకి విజన్ బదులు వెకేషన్ ఇచ్చారంటూ ఎద్దేవా



అమరావతి : మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ తన విమానప్రయాణాల కోసం ఏకంగా రూ.222 కోట్లు ఖర్చు చేశారంటూ ఓ జాతీయ మీడియా సంస్థలో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఉద్యోగాలు, కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, అప్పటి మిగతా..2లో

## నాకు బహుమతులు, పేరుప్రఖ్యాతులు వద్దు... దయచేసి మా ఇంటిని లాక్కోవద్దు!:

అంధుల టీ20 ప్రపంచకప్ ఫైనల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ఫులా సరన్

విజయం తర్వాత ఇంటికి చేరగానే షాక్‌కు గురైన క్రీడాకారిణి

ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయాలంటూ అధికారుల నుంచి నోటీసులు

తన కుటుంబానికి చిన్న ఇల్లు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నపం

గెలిచినప్పుడు పొగిడారు.. కష్టాల్లో ఎవరూ తోడు లేరంటూ ఆవేదన




ఢిల్లీ : దేశానికి గర్వకారణంగా నిలిచిన ఓ క్రీడాకారిణి తీవ్ర ఆవేదనకు గురవుతోంది. అంధుల టీ20 మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో 'ప్లేయర్ ఆఫ ద మ్యాచ్'గా నిలిచి భారత్‌కు కప్ అందించడంలో కీలక పాత్ర పోషించిన ఒడిశాకు చెందిన 20 ఏళ్ల ఫులా సరన్, ఇప్పుడు తన ఇంటిని కోల్పోయే ప్రమాదం ఎదుర్కొంటోంది. స్వదేశానికి తిరిగి రాగానే ప్రభుత్వం నుంచి ఘన స్వాగతం, రూ. 11 లక్షల నగదు బహుమతి అందుకున్న ఆమెకు, మిగతా..2లో

## త్వరలో ఏర్పాటు.. సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు.
- ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై చర్చించారు.

అమరావతి, డిసెంబర్ 2: ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, మిగతా..2లో

## మొంథా' నష్టం రూ.6,352 కోట్లు
## అమిత్ షాకు వివరించిన మంత్రులు లోకేశ్, అనిత

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సమావేశమైన మంత్రులు లోకేశ్, అనిత
- మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని నివేదిక అందజేత
- తుపాను వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని



అమరావతి : ఇటీవల రాష్ట్రంలో సంభవించిన మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని మంత్రులు లోకేశ్, అనిత కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు. పార్లమెంట్ హాల్‌లోని అమిత్ షా ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో లోకేశ్, అనితతోపాటు టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. తుపాను వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. ఈ తుపాను వల్ల మొత్తం 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయని వివరించారు. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా ఏపీ ప్రభుత్వం తరపున రూ.3 వేలు అందించామని చెప్పారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. మొత్తం రూ.6,352 కోట్ల నష్టంలో ఎన్డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.902 కోట్లు అవసరమన్నారు. తుపాను నష్టంపై మిగతా..2లో

## ధాన్యం రైతుల సమస్యలకు చెక్..
## అందుబాటులోకి 1967 హెల్ప్‌లైన్

- ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్
- రైతుల కోసం 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ప్రారంభం
- ఈ ఖరీఫ్ సీజన్‌లో 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతుల ఖాతాల్లోకి రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు మంత్రి వెల్లడి




అమరావతి : రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ కానూరులోని పౌరసరఫరాల భవనంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌తో పాటు, '1967' టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం ఆయన కంట్రోల్ రూమ్ పనితీరును

## అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ఆదేశాలు

అందుబాటులోకి 20,494 ఎకరాలు




- అమరావతిలో రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు
- 7 గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణకు ఆదేశాలు

## పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదు

- తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.
- పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు.



హైదరాబాద్, డిసెంబర్ 02: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసి తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ మిగతా..2లో

## భవనం పేరు మార్చిన కేంద్రం- కొత్త నేమ్ ఏంటంటే

### ప్రధానమంత్రి కార్యాలయ భవనం పేరును మార్చిన కేంద్ర ప్రభుత్వం



ఢిల్లీ : ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) భవనం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. పీఎంవో భవనం పేరును సేవాతీర్థ్?గా మారుస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో పీఎంవోను ఇక నుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. ప్రధానమంత్రి దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా, ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది. సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ కాంప్లెక్స్ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. ఇంతకుముందు ఈ భవనాలను ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్?గా పిలిచేవారు. అయితే పరిపాలనలో సేవా భావం ప్రాముఖ్యం పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దీనికి సేవా తీర్థ్ అనే పేరు పెట్టాలని నిర్ణయించింది.

**ఏఏ కార్యాలయాలు ఉండబోతున్నాయి?**

కొత్తగా నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో తో పాటు కేబినెట్ కార్యదర్శిత్వం, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఇండియా హౌస్ ముఖ్యంగా ఉండనున్నాయి. ఇందులోని ఇండియా హౌస్ ప్రత్యేకంగా విదేశీ ప్రతినిధులు, ప్రపంచ నాయకులతో ఉన్నత స్థాయి చర్చలు జరిపే కేంద్రంగా రూపొందుతోంది. దేశ విదేశాంగ వ్యవహారాల్లో ఇది కీలక పాత్ర పోషించనుంది.

**సేవా తీర్థ్ వెనక ఉన్న భావం**

పరిపాలన అనేది కేవలం అధికారాన్ని ప్రదర్శించే స్థలం కాదు, ప్రజలకు సేవలందించే మిగతా..2లో

## కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



- హరీశ్ చేతిలో బీజేపీ నేతలు కీలుబొమ్మలని ఆరోపణ
- మరోసారి తెరపైకి వచ్చిన హరీశ్ పార్టీ మార్పు ఊహాగానాలు
- కవిత వ్యాఖ్యల తర్వాత తాజా ఆరోపణలతో పెరిగిన రాజకీయ వేడి

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో త్వరలో పెను సంచలనం జరగబోతోందంటూ మిగతా..2లో

## కేసులు పెడితే భయపడేది లేదు

- ఉస్మానియా యూనివర్సిటీకి డిసెంబర్ 7వ తేదీన వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.
- ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు.
- ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు.



హైదరాబాద్, డిసెంబర్ 02: కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. మిగతా..2లో

## పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్

- పవన్ కళ్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం
- రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలున్నాయని విమర్శ
- మీ తుపానుకు మేం ఏమీ అనలేదు.. మేమెందుకు దిష్టి పెడతామంటూ ఫైర్
- పవన్ వెంటనే క్షమాపణ చెప్పాలని, చంద్రబాబు స్పందించాలని డిమాండ్



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రెండు రాష్ట్రాల మధ్య సౌహార్ద వాతావరణాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ ప్రజల దిష్టి తగలడమే కారణమంటూ పవన్ కల్యాణ్ చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలపై పొన్నం తీవ్రంగా స్పందించారు. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## ధాన్యం రైతుల సమస్యలకు చెక్..
# అందుబాటులోకి 1967 హెల్ప్‌లైన్

పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందుకుగాను రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ధాన్యం విక్రయ ప్రక్రియలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్, టోకెన్ల జారీలో జాప్యం, తూకంలో సమస్యలు, రవాణా, గోనె సంచుల కొరత వంటి ఏ సమస్య ఉన్నా 1967 నంబర్‌కు కాల్ చేయవచ్చని మంత్రి సూచించారు. ఈ హెల్ప్‌లైన్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుంది. ఫిర్యాదు చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, టోకెన్ నంబర్, గ్రామ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, అడ్మిన్ మేనేజర్ జి. శిరీష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జగన్ విమాన ప్రయాణ ఖర్చులపై
# మంత్రి నారా లోకేశ్ స్పందన

సీఎం జగన్ మాత్రం ప్రజాధనాన్ని దుబారా చేశారని ఆరోపించారు. రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకోవడంతో పాటు, రూ.222 కోట్లతో విమానాల్లో తిరిగారని విమర్శించారు. “ఇన్నాళ్లకు అసలు నిజాలు బయటకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఓ దార్శనికత (విజన్) అవసరమైతే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని విహారయాత్ర (వెకేషన్)లా భావించారు” అంటూ లోకేశ్ తనదైన శైలిలో ఎద్దేవా చేశారు.

## పవన్ కల్యాణ్ ‘దిష్టి’ వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్

“మీ సముద్రం నుంచి వచ్చే తుపాను మా రాష్ట్రాన్ని ముంచేస్తున్నా మేమెవరినీ తప్పుబట్టలేదు. అది ప్రకృతి అని భావించాం. కానీ డిప్యూటీ సీఎం స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడతారా? కోనసీమపై మేమెందుకు దిష్టి పెడతాం?” అని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అన్నదమ్ముల్లాంటివని, ఇలాంటి వ్యాఖ్యలు ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య అగాధాన్ని సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తులో ఉన్న ప్రభుత్వ ప్రతినిధి ఇలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీజేపీ నాయకత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. హరీశ్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలుబొమ్మలుగా మారిపోయారని సామ విమర్శించారు. ఇకపై కేటీఆర్ కార్యక్రమాల కంటే ఎక్కువగా హరీశ్ రావు కార్యక్రమాలకు ప్రచారం కల్పించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. హరీశ్ రావు, ఈటల రాజేందర్ పన్నిన వ్యూహంలో బీజేపీ చిక్కుకుపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. సామ రామ్మోహన్ రెడ్డి తాజా వ్యాఖ్యలతో హరీశ్ రావు బీజేపీలో చేరతారనే ఊహాగానాలకు మరోసారి బలం చేకూరినట్లయింది. గతంలో కూడా పలుమార్లు ఆయన పార్టీ మారతారని ప్రచారం జరిగింది. అయితే, ఆ వార్తలను హరీశ్ రావు ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇటీవల బీఆర్ఎస్ నుంచి సస్పెండైన ఎమ్మెల్సీ కవిత కూడా హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. హరీశ్ బీజేపీ నేతలతో టచ్‌లో ఉన్నారని ఆమె పరోక్షంగా సూచిస్తూ, ఆయన విషయంలో కేసీఆర్, కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత చేసిన తాజా ఆరోపణలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని ఆరోపించారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## నాకు బహుమతులు, పేరుప్రఖ్యాతులు వద్దు...
# దయచేసి మా ఇంటిని లాక్కోవద్దు!:

అదే ప్రభుత్వం నుంచి ఊహించని షాక్ తగిలింది.వారు నివాసం ఉంటున్న ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు నోటీసులు జారీ చేయడంతో ఫులా సరన్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా, సలబనేయి గ్రామంలో ఆమె కుటుంబం ప్రభుత్వ స్థలంలో ఓ చిన్నపాటి గుడిసెలో నివసిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె తన ఆవేదనను వెళ్లగక్కింది. “ప్రపంచకప్ గెలిచి రాగానే జిల్లా కలెక్టర్ మమ్మల్ని చూసి గర్వపడుతున్నానని చెప్పారు. కానీ ఇప్పుడు మా ఇంటిని ఖాళీ చేయమంటున్నారు. మేం ఎక్కడికి వెళ్లాలి? వాళ్లు మమ్మల్ని తొలగిస్తే నా చదువు, నా క్రికెట్ ఆగిపోతాయి” అంటూ ఫులా కన్నీటిపర్యంతమైంది. ఆమె తల్లిదండ్రులు రోజుకూలీలు. స్థిరమైన ఆదాయం లేని తమ కుటుంబానికి సొంత భూమి లేదని ఆమె వెల్లడించింది. “గెలిచినప్పుడు అందరూ అభినందించారు, సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదు. నాకు పెద్ద బహుమతులు, పేరు ప్రఖ్యాతులు వద్దు. నా కుటుంబం తలదాచుకోవడానికి ఓ చిన్న ఇల్లు కేటాయిస్తే చాలు. ప్రభుత్వం నా విజయాన్ని చూసి గర్వపడింది, ఇప్పుడు దయచేసి మా ఇంటిని లాక్కోవద్దు” అని ఆమె ప్రభుత్వాన్ని వేడుకుంది. ప్రపంచకప్ గెలిచిన తర్వాత ప్రధాని మోదీ తమను అభినందించిన క్షణాలను గుర్తుచేసుకున్న ఫులా, ప్రస్తుతం తన పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ఆదేశాలు
## - అందుబాటులోకి 20,494 ఎకరాలు



అమరావతి : రాజధాని అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ చేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు. వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెదమద్దూరులో 1,018 ఎకరాల పట్టా భూముల సమీకరణ చేయనున్నారు. యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాలు పట్టా, 46 ఎకరాల అసైన్డ్ ల్యాండ్, కర్లపూడి లేమల్లే గ్రామంలో 2,603 ఎకరాలు పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుల్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా భూమి, 4.72 అసైన్డ్ ల్యాండ్ సమీకరించనున్నారు. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ ల్యాండ్ సహా పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేయనున్నారు. 7 గ్రామాల్లో కలిపి పట్టాభూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్?డీఏ కమిషనర్?కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను కలుపుకుంటే మొత్తం 20,494 ఎకరాల భూమి అందుబాటులోకి రానుందని ఆదేశాల్లో ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్?డీఏ కమిషనర్?ను ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## మొంథా’ నష్టం రూ.6,352 కోట్లు
# అమిత్ షాకు వివరించిన మంత్రులు లోకేశ్, అనిత

మొదటి పేజీ తరువాయి

కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని అమిత్ షాకు లోకేశ్ తెలిపారు. వ్యవసాయ రంగంపై ప్రభావం: అమిత్ షాతో అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మంత్రులు కలిశారు. మొంథా తుపాను నష్టంపై నివేదిక అందజేశారు. పరిహారం త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొంథా తుపాను నష్టాన్ని వివరిస్తూ ఈ తుఫాను మొత్తం 24 జిల్లాల్లోని 443 మండలాల పరిధిలో 3,109 గ్రామాలను ప్రభావితం చేసిందని సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టాన్ని చవిచూశారని చెప్పారు. పంట మునిగిపోవడం, నదుల ఉద్ధృతి, సముద్ర అలల ప్రభావం వల్ల వ్యవసాయ జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, పౌర సేవా రంగాలకు



భారీనష్టం సంభవించిందని తెలిపారు. అలానే ఈ తుపాను కారణంగా వ్యవసాయ పంటలకు భారీగా నష్టం సంభవించిందని సుమారు 1.61 లక్షల హెక్టార్ల పంటలు (వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, కంది పప్పు, చిరుధాన్యాలు మొదలైనవి) దెబ్బతిన్నాయని వివరించారు. దీంతో 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారని, ఉత్పత్తి నష్టాలు సుమారు 4.36 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని పేర్కొన్నారు. పండ్ల తోటలు, ఉద్యాన పంటలపై ప్రభావం: రాష్ట్రంలో సుమారు 6,250 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కొబ్బరి, పసుపు, మిరప, కూరగాయలు, పూలు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రులు తెలిపారు. ఏపీ ప్రభుత్వం సమయోచితంగా చర్యలు తీసుకుని, ప్రజల తరలింపు, సహాయ శిబిరాల నిర్వహణ, ఎస్డీఆర్?ఎఫ్?/ ఎన్డీఆర్?ఎఫ్? బృందాల మోహరింపు, వివిధ శాఖల ద్వారా నష్టాల అంచనా వంటి చర్యలను వేగంగా అమలు చేసిందని వివరించారు. ఈ చర్యలు మానవ నష్టాలను తగ్గించడంతోపాటు బాధితులకు నిరంతర సహాయాన్ని అందించడంలో ఇబ్బందులు లేకుండా చేశాయని మంత్రులు పేర్కొన్నారు.

# కేసులు పెడితే భయపడేది లేదు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు.

**ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం: సీఎం రేవంత్**

డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.



**ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..**

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్‌పై ఫైర్..**

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

**డీసీసీలకు వార్నింగ్..**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# భవనం పేరు మార్చిన కేంద్రం- కొత్త నేమ్ ఏంటంటే

మొదటి పేజీ తరువాయి

కేంద్రం కావాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. “సేవా తీర్థ్ అనేది సేవా భావాన్ని ప్రతిబింబించే పని ప్రదేశం. దేశ ప్రాధాన్యాలు, జాతీయ నీతులు ఇక్కడే రూపుదిద్దుకుంటాయి” అని అధికారులు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో ఇప్పుడు ఒక నిశ్శబ్దమైన కానీ లోతైన మార్పు జరుగుతోందని వారు పేర్కొన్నారు. అధికారం నుంచి సేవాభావం వైపు, ఆధిపత్యం నుంచి బాధ్యత వైపు మార్పు జరుగుతోందని వెల్లడించారు.

**దేశవ్యాప్తంగా పేర్ల మార్పులు**

ఈ కాంప్లెక్స్ మాత్రమే కాదు, గత కొన్నేళ్లుగా భారత పరిపాలనలో పేర్ల మార్పుల ద్వారా విలువల్లో పెద్ద మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర గవర్నర్ల నివాసాలు అయిన రాజ్ భవన్లు, ఇప్పుడు లోక్ భవన్?లుగా మారుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, పేర్లలో పారదర్శకత, కర్తవ్య భావం ప్రతిబింబించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాల్లో ఇది ఒక భాగం. “ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఒకే సందేశం ఇస్తోంది. ప్రభుత్వం అంటే ప్రజల సేవ కోసం ఉన్న వ్యవస్థ” అని అధికారులు తెలిపారు.

**మునుపటి మార్పులు కూడా సేవాభావాన్నే!**

భారత రాజధాని ముఖచిత్రాన్ని మార్చే చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గతంలో కూడా పలు ప్రదేశాలకు కొత్త పేర్లు పెట్టింది. రాజ్ పథ్‌ను కర్తవ్య పథ్?గా పేరు మార్చడం అందరూ గుర్తు చేసుకునే ఉదాహరణ. ప్రధాన మంత్రి అధికార నివాసానికి 2016లో లోక కళ్యాణ్ మార్గ్ అనే పేరు పెట్టారు. ఈ పేరు ప్రజా సంక్షేమం అనే భావాన్ని ప్రతిబింబిస్తుంది. కేంద్ర పరిపాలన భారీ కేంద్రంగా ఉన్న కార్యాలయ సంక్షేపం ఇప్పుడు కర్తవ్య భవన్?గా పిలుస్తున్నారు. ఇది ప్రజా సేవ ఒక బాధ్యత అని తెలియజేసే రూపకల్పనతో తయారైంది.

**వ్యవస్థ మార్పుకు ప్రతీక**

“పేర్ల మార్పుకు అర్థం కేవలం పదాల మార్పు మాత్రమే కాదు. ఇది మన మనస్తత్వం మారుతున్న సంకేతం. ప్రజల ముందు బాధ్యతను ఉంచేలా పరిపాలన కొత్త భాష మాట్లాడుతోంది. సేవ, కర్తవ్యం, పౌరుడు అనే భావాలు ఇప్పుడు ప్రధానమైనవి. దేశ ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వానికి ప్రధాన కర్తవ్యం అని ప్రతీ నిర్ణయం చెప్పేలా, కొత్త పేర్లు ఒక విధంగా స్ఫూర్తి కేంద్రాలుగా మారుతున్నాయి” అని



అధికారులు చెప్పారు.

**తెలంగాణ రాజ్?భవన్ మార్పు**

మరోవైపు, తెలంగాణ రాజ్‌భవన్ పేరు మారుస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం నోటిషికేషన్ జారీ చేసింది. రాజ్‌భవన్‌ను లోక్‌భవన్?గా మార్చింది. గవర్నర్ల అధికారిక నివాసాలకు పేరు మార్చాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించిన నేపథ్యంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# త్వరలో ఏర్పాటు.. సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

పంపిణీలో వ్యయం తగ్గింపుపై అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. ‘ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యరూపం దాల్చాలి. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి’ అని అధికారులకు సీఎం దిశానిర్దేశం



చేశారు.

**వైసీపీపై విమర్శలు..**

సమీక్షలో సీఎం చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వం చేసిన పనులపై ఆయన మాట్లాడారు. ‘అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించింది’ అని విమర్శించారు.

**నిధులు విడుదల..**

కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది.

# కర్ణాటక పీఠం ‘మార్పు’ సంకేతాలు..

కర్ణాటక అధికార పీఠం సమరానికి తెరపడే సమయం ఆసన్నమైంది. సందిగ్ధతను తొలగించేందుకు బెంగళూరు, ఢిల్లీల్లో వేదికలు సిద్ధమైనట్లే. ఈ పరిస్థితి ‘చేయి’దాటి పోకూడదనే అధిష్టానం రాష్ట్ర పరిస్థితులను దగ్గరుండి సమీక్షించగా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యద ర్శులు రణదీప్ సింగ్ సుర్జేవాలా, కేసీ వేణుగోపాల్ తదితరులు పరిస్థితులను చక్కబెట్టేందుకు పూనుకున్నారు. రాష్ట్రంలో విధానసభ సమావేశాలు ప్రారంభం కానుండటంతో ఆ లోగా కర్ణాటక రాజకీయ సంక్లిష్టతను నివారించాలని అధిష్టానం తీర్మానించింది.

**మన గ్రామాభివృద్ధి.. మన చేతుల్లోనే!**

**సిద్ధరామయ్య వైపే అధిష్టానం మొగ్గు**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచే తనకు డీకే శివకుమార్ మధ్య సీఎం పదవి పోటీ రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చనీయాంశంగా మారింది. అధిష్టా నం తీసుకున్న నిర్ణయం.. సిద్ధరామయ్యకు ముఖ్యమంత్రి పదవి, శివకుమార్‌కు ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టి తాత్కాలిక శాంతి ఒప్పందంకింద పరిష్కరించినా, అది శాశ్వత పరిష్కారం కాలేదు. ఇప్పుడు ఆ సమీకరణం మళ్లీ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.. పార్టీ అంతర్గత వర్గాల ప్రకారం, శివకుమార్‌ను త్వరలోనే సీఎం పదవికి తీసుకురావచ్చన్న ఊహాగానాలు వేగంగా వ్యాపి స్తున్నాయి. మరోవైపు, సిద్ధరామయ్య మాత్రం పూర్తి ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేయాలని హైకమాండ్‌ను కోరుతున్నట్లు తెలుస్తోంది. తదుపరి ఎన్నికల్లో శివకుమార్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించే ఫార్ములాను కూడా ఆయన ప్రతిపాదించినట్టు సమాచారం.



**పిల్లల ప్రాణాలకంటే.. మార్కులే ముఖ్యమా?**

ముఖ్యమంత్రి పదవికి డీకే అర్హుడే..

కర్ణాటక కాంగ్రెస్ ఇప్పుడు ఇద్దరు శక్తివంతమైన నేతల మధ్య ముఖ్య అనిశ్చితి దశలో నిలబడి ఉంది. సిద్ధరామయ్యకు ఉన్న పరిపాలనా అనుభవం, సామాజిక సమీకరణలపై ప్రభావం బలంగా ఉండగా, శివకుమార్‌కు ఉన్న నిర్వహణా దృఢత్వం, సంక్షోభ సమయాల్లో పార్టీని నిలబెట్టిన తీరు ఆయనను సీఎంగా అర్హుడిగా నిలబెడుతున్నాయి. రాబోయే నెలలు కర్ణాటక కాంగ్రెస్‌కు రాజకీయంగా అత్యంత సున్నితమైనవి. సీఎం కుర్చీపై ఎవరి ఆధిపత్యం బలపడుతుంది అధిష్టానం మరో వ్యూహాన్ని తెరమీదకు తీసుకుని రాబోతోందా? మరో సమీకరణం ఆలోచిస్తుందా? లేక 2023 ఒప్పందమే కొనసాగు తుందా? ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే పరిణామాలపై ఆధారపడి ఉంది.

**అమరావతిలో ఆర్థిక విప్లవం ప్రారంభం..**

**ఒకే రోజు 15 బ్యాంకుల శంకుస్థాపన**

ప్రభుత్వంలో అస్థిరత్వం ప్రమాద సంకేతం..

ఇక్కడ కూడా నాయకత్వ మార్పులు జరుగుతున్నాయన్న చిత్రం బయటకు వెళితే, జాతీయస్థాయిలో ‘కాంగ్రెస్‌లో స్థిరత్వం లేదు’ అనే భావన బలపడుతుంది. 2029 ఎన్నికలకు ఇది కాంగ్రెస్‌కి ప్రారంభ నష్టమే అవుతుంది. డీకే శివకుమార్ సీఎం కావచ్చన్న చర్చలో మరో కీలక అంశం ఆయనపై ఉన్న గత ఐటీ, ఈడీ, సీబీఐ కేసులు.. ఇవి బీజేపీ చేతిలో ఎప్పుడైనా తిరిగి ప్రయోగించగల రాజకీయ ఆయుధాలు. ఈ సమీకరణ దెబ్బతింటే కర్ణాటక మాత్రమే కాదు, మొత్తం దక్షిణాదిలో పార్టీకి ప్రతికూల ప్రభావం కనిపించవచ్చు.

**డిజిటల్ మాయలో బాల్యం..**

**కాంగ్రెస్ వేసే ప్రతి అడుగూ కీలకమే**

రాజకీయాలు కేవలం గణితం కాదు. భావాలు, నమ్మకం, స్థిరత్వం అన్నీ కలిసిన వ్యవస్థ. ఓటములు వచ్చినప్పుడు ప్రజలు మార్పుల కన్నా, స్థిర నాయకత్వాన్నే కోరుకుంటారు. కర్ణాటకలో సీఎం మార్పు ఆ చిత్రాన్ని ఇవ్వకపోవచ్చు.. కానీ కొత్త రిస్కులను మాత్రం తెస్తుంది. 2029 ఎన్నికల దిశగా పార్టీ తీసుకునే ప్రతి అడుగు ఇప్పుడు మరింత కీలకంగా మారింది. పట్టువీడని సిద్ధు, శివకుమార్ ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా వారి మద్దతు దారుల్లో అసంతృప్తి పెల్లుబుకే ప్రమాదం లేకపోలేదు. అధిష్టాన నిర్ణయం ఏమాత్రం సమతౌల్యాన్ని కోల్పోయినా పార్టీలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయి. తాత్కాలిక పరిష్కారం ప్రస్తుతానికి గట్టెక్కించినా మళ్లీ మళ్లీ సమస్య రేగుతుందని అధిష్టానం గ్రహించడం అవసరం.

# సంపాదకీయం

## చరిత్రను విస్మరించిన వందేమాతరం వివాదం!

భారత స్వాతంత్ర్యోద్యమ చారిత్రక చిహ్నమైన బంకించంద్ర ఛటర్జీ 'వందేమాతరం' గీతం విరచితమై 150 సంవత్సరాలైన సందర్భంగా కొనసాగుతున్న వివాదం నిరర్థకమైనది. చరిత్రను విస్మరించి వ్యాఖ్యలు చేయడం సరికాదు. 1937లో జరిగిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ విజయం సాధించి వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాల నేర్పాటు చేసింది.... భారత స్వాతంత్ర్యోద్యమ చారిత్రక చిహ్నమైన బంకించంద్ర ఛటర్జీ 'వందేమాతరం' గీతం విరచితమై 150 సంవత్సరాలైన సందర్భంగా కొనసాగుతున్న వివాదం నిరర్థకమైనది. చరిత్రను విస్మరించి వ్యాఖ్యలు చేయడం సరికాదు. 1937లో జరిగిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ విజయం సాధించి వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాల నేర్పాటు చేసింది. అయితే బెంగాల్‌లో ముస్లిం లీగ్ నాయకుడు ఎ.కె.ఫజ్లుల్ హక్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలో చేర్చుకునేందుకు ఫజ్లుల్ హక్ సుముఖత చూపినా అందుకు కాంగ్రెస్ అంగీకరించలేదు. కాంగ్రేసేతర ప్రభుత్వం నెలకొనడంతో బెంగాల్‌లో హిందూ%-%ముస్లిం వర్గాల మధ్య రాజకీయంగానూ, సామాజికంగానూ విభేదాలు తీవ్రమయ్యాయి. జాతిని దైవిక మాతృమూర్తిగా వ్యక్తీకరించిన వందేమాతరం గీతంలోని హిందూ ప్రతీకవాదం, దుర్గామాత ప్రస్తుతికి వ్యతిరేకంగా ముస్లిం నాయకులు ఆందోళన చేస్తున్న రోజులవి. వందేమాతరంను జాతీయగీతంగా స్వీకరించకూడదనేది ముస్లింల డిమాండ్. దేశవ్యాప్తంగా మత సామరస్యాన్ని దెబ్బతీసే అవకాశమున్నందున ఈ వివాదంలో జోక్యం చేసుకోవడం జాతీయ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వానికి అనివార్యమయింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సంప్రదించింది. వందేమాతరం గీతంలోని మొదటి రెండు చరణాలను జాతీయగీతంగా ఆలపించవచ్చని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ విశ్వసించే అహింసా సిద్ధాంతం, లౌకికవాద విలువలకు వందేమాతరం గీతం పూర్తిగా విరుద్ధమైనందున గా స్వీకరించేందుకు అది యోగ్యమైనది కాదని కృష్ణ కృపలానీ (రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, ఠాగూర్ స్వంత మనుమడు) అక్టోబర్ 1937 'విశ్వభారతి న్యూస్'లో రాసిన ఒక వ్యాసంలో వాదించారు. 1896లోనే వందేమాతరం గీతానికి స్వరరచన చేసిన రవీంద్రుడు తన 70వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ గీతంపై ఆలోచనాత్మక అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 'వందేమాతరం' బదులుగా ' (వందే వ్రతనం) ను పాటించాలని అంటే మాతృభూమికి, మానవాళికి సేవ చేసే 'ప్రతిజ్ఞ'కు నిబద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వందేమాతరంలో దుర్గామాతను స్తుతించే శ్లోకాలు ఉన్నందున ముస్లింలు ఆ గీతాన్ని జాతీయగీతంగా అంగీకరించేందుకు ఒప్పుకోలేదు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో ఆ గీతం ఒక విడదీయరాని భాగంగా ఉన్నందున వందేమాతరం అయ్యేందుకు అర్హమైనది అని సదాచార హిందువులు, ముఖ్యంగా స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్నవారు విశ్వసించారు. బంకించంద్ర గేయంపై తన అభిప్రాయం చెప్పాలని రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సుభాష్ చంద్రబోస్ వ్యక్తిగతంగా కోరారు. 'సాహిత్య రచన అయిన 'ఆనందమఠ్' నవలలో వందే మాతరం ఉండడం సముచితమేనని, అయితే దానిని జాతీయగీతంగా స్వీకరించడం సరికాదని రవీంద్రుడు స్పష్టం చేశారు. "వందేమాతరంలోని ప్రధానభాగం దుర్గామాతను ప్రస్తుతించే స్తోత్రాలు. ఈ విషయమై ఎటువంటి చర్చ అవసరం లేదు. బంకించంద్ర ఛటర్జీ ఆ గీతంలో మాతృభూమిని ఒక హిందూ దేవతగా ఆరాధించాడు. ఎంత దేశభక్తుడయిన ముస్లిం కూడా మాతృభూమిని ఒక హిందూదేవతగా ఆరాధిస్తాడని భావించలేము. ఈ ఏడాది దుర్గాపూజ సందర్భంగా పలు పత్రికల ప్రత్యేక సంచికలు వందేమాతరం చరణాలను ఉటంకించాయి. ఆ గీతాన్ని దుర్గామాత స్తుతిస్తోత్రంగా సదరు పత్రికల సంపాదకులు భావిస్తున్నారనేందుకు అదే నిదర్శనం. 'ఆనందమఠ్' సాహిత్య రచన గనుక అందులో వందేమాతరం గీతం ఉండడం సముచితమే అయినప్పటికీ సకల మతాల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు లాంటి ప్రదేశంలో దాన్ని ఆలాపించడం సరికాదు. అందుకు సర్వజనామోదం ఉండదు' అని సుభాష్ బోస్‌కు రాసిన లేఖలో ఠాగూర్ పేర్కొన్నారు. సుభాష్ బోస్ ఈ వివాదంపై బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. వందే మాతరంపై ఆయన మౌనం ఆ గీతం మద్దతుదారులను నిరాశపరిచింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1937లో కలకత్తాలో సమావేశమయింది. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఆచార్య జేబీ కృపలానీ మొదలైన వారందరూ ఆ సమావేశంలో పాల్గొన్నారు. వందేమాతరంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే కాంగ్రెస్ సమావేశాలలో ఆలాపించాలని ఆ సమావేశంలో నిర్ణయించారు. ఆ గీతంపై ముస్లిం దృక్కోణాన్ని కాంగ్రెస్ అంగీకరించిదని ఆ నిర్ణయం స్పష్టం చేసింది. కాంగ్రెస్ నిర్ణయం బెంగాల్ హిందువులకు ఆశాభంగం కలిగించిందని శరత్ బోస్ (సుభాష్ అన్నయ్య) అన్నారు. మహారాష్ట్రలో సైతం కాంగ్రెస్ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి. ను ఎంపిక చేసేందుకు మౌలానా ఆజాద్, నెహ్రూ, సుభాష్, ఆచార్య నరేంద్రదేవ్‌లతో కాంగ్రెస్ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆ కమిటీకి సలహాదారుడు. సుభాష్ బోస్‌కు రవీంద్రుడు రాసిన ఒక వ్యక్తిగత లేఖలో వ్యక్తం చేసిన భావాలను ఉటంకిస్తూ జాతీయగీతంపై ఆయన ఇచ్చిన సలహాపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక ప్రకటనను విడుదల చేసింది. సీడబ్ల్యూసీ నిర్ణయాన్ని జాతీయవాద పత్రికలు విమర్శించాయి. అయితే సుభాస్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. ?కాంగ్రెస్ నుంచి వెలివేత తరువాత కూడా సుభాష్ బోస్ తన తొలి వైఖరికే నిబద్ధమయ్యారు. కాంగ్రెస్ జాతీయ సంస్థ అని, అన్ని మతాల వారి మనోభావాలను అది గౌరవించవలసి ఉన్నదని

# కొత్త కోడ్‌లతో... ప్రయోజనమెంత?



కేంద్రం నవంబరు 23ను చారిత్రక దినంగా ప్రకటించింది. వేతనాల కోడ్‌-2019తో పాటు 2020 నాటి పారిశ్రామిక సంబంధాలుబీ సామాజిక భద్రతబీ వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌లను అమలులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. ఈ నాలుగు లేబర్‌ కోడ్‌లు కార్మికులకు మరింత సాధికారత కల్పిస్తాయనీ, వాణిజ్యాన్ని మరింత సులభతరం చేయడం ద్వారా 'వికసిత్‌ భారత్‌' సాకారానికి బాటలు పరుస్తాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కార్మిక సంఘాలు మాత్రం వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇంతకీ ఆ కోడ్‌లు ఏం చెబుతున్నాయి? కార్మికుల సంక్షేమం ఉమ్మడి జాబితాలోని అంశం. అంటే, కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా దీనిపై చట్టాలు చేయవచ్చు. అయితే, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఆమోదంతో మొత్తం 29 కార్మిక చట్టాలను కలిపి నాలుగు లేబర్‌ కోడ్‌లుగా తీసుకొచ్చింది. దీంతో రాష్ట్రాలు వీటికి అనుగుణంగా తమ చట్టాలను సవరించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. వాస్తవంగా విశ్లేషిస్తే- ఈ కొత్త కోడ్‌లలో చెప్పుకోదగిన కొత్తదనమేమీ లేదు. అంతకుముందు ఒకే అంశంపై ఉన్న వివిధ చట్టాలను సంగ్రహించి ఒక్కచోట క్రోడీకరించారు తప్పితే, మరీ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని చెప్పలేం!

## వివక్షకు తావు లేకుండా...

గతంలో వేతనాన్ని వివిధ చట్టాలు రకరకాలుగా నిర్వచించాయి. తాజా నిర్వచనం ప్రకారం- ఇంటి అద్దె, రవాణా, ఆరోగ్యం, యూనిఫాం, ఇతరత్రా అలవెన్సులన్నీ కలిపి మొత్తం వేతనంలో 50శాతానికి మించితే, ఆ మించిన మొత్తాన్ని మూల వేతనంతో కలపాల్సి ఉంటుంది. అలా గణించిన మొత్తంపైనే వివిధ చట్టాల ద్వారా లభించే ప్రయోజనాలను లెక్కించాల్సి ఉంటుంది. దీనివల్ల ఈపీఎఫ్‌, ఈఎస్‌ఐ, గ్రాట్యుటీ చెల్లింపులు పెరుగుతాయి. అదే సమయంలో ఉద్యోగులకు నెలనెలా చేతికందే మొత్తం తగ్గినా, పొదుపు పెరుగుతుందన్న విషయాన్ని గమనించాలి. ప్రస్తుత నిబంధన ప్రకారం, ఉద్యోగుల పింఛన్‌ పథకం కింద యాజమాన్యం సిబ్బంది వేతనంపై 8.35శాతం చందా చెల్లించాలి. అంటే వేతన పరిమితి రూ.15వేలకు గాను రూ.1,250 చెల్లించాల్సి ఉంటుంది. 2021-22 నాటి చందా వివరాలను పరిశీలిస్తే- ఈ పథకం కింద సుమారు ఆరు కోట్ల మంది చందాదారులు ఉన్నారు. అయితే, వీరిలో మూడు కోట్లమంది చందా రూ.600లోపు, 60లక్షల మంది చందా వంద రూపాయలలోపే ఉండటం విస్మయకరం. చాలా యాజమాన్యాలు కార్మికుల పూర్తి వేతనంలో పది శాతాన్ని బేసిక్‌గా, మిగతా మొత్తాన్ని అలవెన్సులుగా చూపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో కేంద్రం తీసుకొచ్చిన తాజా నిబంధనలు కచ్చితంగా ఆహ్వానించదగినవే. 1936నాటి పేమెంట్‌ ఆఫ్‌ వేజెస్‌ యాక్ట్‌ రూ.24వేల లోపు వేతనం ఉన్నవారికే వర్తించేది. 1948 నాటి కనీస వేతన చట్టాన్ని నిర్ణీత ఉద్యోగాలకే పరిమితం చేశారు. ఇప్పుడు అన్ని సంస్థలకూ, అన్ని ఉద్యోగాలకూ ఈ నిబంధనలను వర్తింపజేశారు. ప్రతి ఉద్యోగికీ నియామక పత్రం, నెలవారీ వేతన స్లిప్‌లను అందించాలనీ, ప్రతినెలా ఏడో తేదీలోగా వేతనం చెల్లించాలని 'వేతన స్మృతి'లో పేర్కొన్నారు. అన్ని సంస్థల ఉద్యోగులకూ భవిష్యనిధి పథకాన్ని వర్తింపజేశారు. ఇంతకాలం కార్మిక రాజ్య బీమా పథకం(ఈఎస్‌ఐ) నోటిఫైడ్‌ ప్రాంతాలకే వర్తించేది. ఇప్పుడు దేశమంతటా ఈఎస్‌ఐ సదుపాయం రానుంది. పది కంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్న సంస్థలు కచ్చితంగా ఈఎస్‌ఐ సదుపాయం కల్పించాల్సి ఉంటుంది. అంతకంటే తక్కువ మంది కార్మికులు ఉన్న సంస్థలు కూడా స్వచ్ఛందంగా ఈ పథకంలో చేరవచ్చు. అయితే, ప్రమాదకర పనులు నిర్వర్తించే సంస్థల్లో ఒక్క కార్మికుడు ఉన్నాసరే, ఈ చట్టం వర్తిస్తుందని కొత్త కోడ్‌ చెబుతోంది. పీఎఫ్‌ చందా చెల్లింపులో విఫలమైన సంస్థలపై విచారణ నిర్వహించడానికి ఇంతకుముందు ఎలాంటి కాలపరిమితి ఉండేదికాదు. ఇప్పుడు దీన్ని అయిదేళ్లకు కుదించారు. దీనివల్ల ఆయా సంస్థలు దీర్ఘకాలిక వివాదాల నుంచి తప్పించుకుంటాయని కార్మిక సంఘాలు అంటున్నాయి. కొత్త కోడ్‌లలో లింగ వివక్షను నిషేధించారు. స్త్రీలు, పురుషులు, ట్రాన్స్‌జెండర్ల విషయంలో పనివేళలు, వేతనాల చెల్లింపుల్లో ఎలాంటి వివక్షకూ తావుండరాదు. పైగా మహిళా కార్మికులు ఇకపై తమ అత్తమామలను కూడా కుటుంబ సభ్యులుగా పేర్కొనవచ్చు. కొత్త పారిశ్రామిక కోడ్‌ పరిధిలోకి గిగ్‌, ప్లాట్‌ఫాం వర్కర్లను, వీటిని నిర్వహించే అగ్రిగేటర్‌ సంస్థలను తీసుకురావడం విశేషం. వీరికోసం ప్రత్యేక సామాజిక రక్షణ నిధిని ఏర్పరచి, అగ్రిగేటర్‌ సంస్థలు తమ వార్షిక టర్నోవర్‌లో 1-2% చందాను దానికి చెల్లించేలా నిబంధనను తీసుకొచ్చారు. ఇప్పటికే తెలంగాణ సహా పలు రాష్ట్రాలు గిగ్‌ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టాలను ప్రతిపాదించాయి.

## కీలక అంశాలపై దృష్టి సారించాలి...

కాంట్రాక్టు ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా పని, వేతనం, ఇతర భత్యాలను ఇవ్వాలని కొత్త నిబంధనలు చెబుతున్నాయి. అంతకుముందు గ్రాట్యుటీ పొందాలంటే కనీసం అయిదేళ్ల సర్వీసు ఉండాలి. ఫిక్స్‌డ్‌ టర్మ్‌ ఉద్యోగులకు ఏడాది సర్వీసు ఉన్నా గ్రాట్యుటీ ఇచ్చేలా నిబంధన తీసుకొచ్చారు. దీనివల్ల శాశ్వత నియామకాలు తగ్గిపోతాయనీ, కార్మిక సంఘాలను నిర్వీర్యపరచే నిబంధనలు తీసుకొచ్చారనీ ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వమేమో, కాంట్రాక్టు కొలువులు కాకుండా ప్రత్యక్షంగా నియామకాలు చేపట్టే అవకాశం పెరుగుతుందని చెబుతోంది. ఇప్పుడు అమలులోకి వచ్చినవి కేవలం కోడ్‌లు మాత్రమే. వీటి అమలుకు అవసరమైన నియమాలను, బాధ్యతలను ఇంకా ప్రకటించలేదు. ప్రభుత్వం ముందుగా వీటిపై ప్రజాభిప్రాయాన్ని కోరి, వివిధ వర్గాల అభ్యంతరాలనూ అభిప్రాయాలనూ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. రాజ్యాంగం మాదిరిగానే ఈ లేబర్‌ కోడ్‌లనూ అవసరమైనప్పుడు మార్చుకునే వీలుంటుందని గుర్తుంచుకోవాలి. ఉద్యోగుల పింఛన్‌ పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న వెయ్యి రూపాయల పెన్షన్‌ను పెంచడంబీ ఈపీఎఫ్‌ వేతన పరిమితిని(రూ.15వేలను), ఈఎస్‌ఐ వేతన పరిమితిని(రూ.21వేలను) రెట్టింపు చేయడం వంటి ముఖ్యమైన అంశాలపై కార్మిక సంఘాలు దృష్టి సారిస్తే, ఎక్కువమంది వేతన జీవులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

# అమరావతిలో ఆర్థిక విప్లవం ప్రారంభం.. ఒకే రోజు 15 బ్యాంకుల శంకుస్థాపన



వేల మంది అన్నదాతలు స్వచ్ఛందంగా చేసిన భూముల త్యాగాలే దన్నుగా లేస్తున్న మహానగరం రాజధాని అమరావతిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం అయింది. ఆంధ్రప్రదేశ్ రేపటి మహోదయానికి కాంతి బీజాలై మేము సైతం అంటూ 15 జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ముందుకొచ్చి ఏపీని భారత ఆర్థిక పటంలో ముందంజలో నిలబెట్టే చారిత్రాత్మక ఘూతానికి పునాది వేసాయి.

## మన గ్రామాభివృద్ధి.. మన చేతుల్లోనే!

జాతీయ బ్యాంకుల రాష్ట్ర కార్యాలయాలకు అమరావతి చిరునామా కానున్నది. ఒకే రోజు, ఒకేసారి 15 బ్యాంకులు అమరావతిలో ఆర్థిక సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణా లకు, రెండు బీమా కంపెనీల ప్రాంతీయ ప్రధాన కార్యా లయాల ఏర్పాటుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చెయ్యడంతో అమరావతిలో ఆర్థిక విప్లవం ఆరంభం అని చెప్పాలి.

పిల్లల ప్రాణాలకంటే.. మార్కులే ముఖ్యమా?

## అర్థిక నగరానికి పునాది రాళ్లు..

రాజధాని అమరావతికి వస్తున్న జాతీయ బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నాబార్డ్, ఏపీ గ్రామీణ బ్యాంకు, ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, ఎల్ఐసీ, ఎన్ఐఏసీఎల్. ఈ 15 ఆర్థిక సంస్థల కార్యాలయాల ఏర్పాటు ద్వారా రూ.1,334 కోట్ల పెట్టుబడులు రాజధాని అమరావతికి రావడంతో పాటు 6,576 ఉద్యోగాల కల్పన జరుగుతుందని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ వెల్లడించింది. 15 జాతీయ బ్యాకుల శంకుస్థాపన కార్యక్రమంలో ముంబైలో ఉండాల్సిన ఆర్థిక యంత్రాంగం అంతా అమరావతిలోనే కనిపించడం విశేషం. 15 ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యా లయాల ఏర్పాటు అంతర్జాతీయ స్థాయిలో నిర్మితమవుతున్న ఆర్థిక నగరానికి పునాది రాళ్లు.

కర్ణాటక పీఠం 'మార్పు' సంకేతాలు..

ఒకే రోజు 15 బ్యాంకుల ఏర్పాటు..

దేశంలో ఎక్కడా ఆర్థిక సంస్థలన్నీ ఒకే చోట ఏర్పాటు అయిన దాఖలాలు లేవు.. 15 జాతీయ బ్యాంకులు ఒకే రోజు, ఒకేసారి ప్రారంభించడం ఏ నగరంలోనూ జరగలేదు, అది అమరావతిని ఆర్థిక శక్తిగా నిలపడానికి వేసిన శిలా ఫలకం. ఇది దూరదృష్టి కలిగిన ప్రభుత్వ సంకల్పానికి ప్రతీక. అమరావతి నగరంలో ఒకే చోట 15 బ్యాంకులు ఆరంభం కావడం అంటే, ఆ నగర భవిష్యత్తుపై బ్యాంకింగ్ సెక్టర్‌కు సంపూర్ణ నమ్మకంతోనే.. అమరావతిలో బ్యాంకుల భారీ విస్తరణ జరుగుతుండటం వల్ల నగరంలో పెట్టుబడులు, వాణిజ్యం, నిర్మాణ రంగం మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం పడుతున్నారు.

డిజిటల్ మాయలో బాల్యం..

బ్యాంకింగ్ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం

అమరావతి పరిధిలోని గ్రామాలు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, విద్యార్థులు తదితర వర్గాలకు కూడా ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూరనున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్, రుణాలు, డిపాజిట్లు, సేవింగ్స్ వంటి సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. బ్యాంకుల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయి. రాజధాని నిర్మాణంతో పాటు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో బ్యాంకుల ప్రారంభం కీలక మలుపు కానున్నది. ప్రభుత్వం అమరావతిని ఆర్థిక, పరిపాలనా కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో బ్యాంకింగ్ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. మౌలిక వసతుల అభివృద్ధి, వాణిజ్య అవకాశాల సృష్టి, పెట్టుబడుల రక్షణ, పారదర్శక విధానాల అమలు వంటి చర్యలు బ్యాంకులను, పెట్టుబడి దారులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయి.

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్.. గొప్ప మలుపు..

అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు ప్రక్రియను సీఆర్డీఏ వేగవంతం చేసింది. పలు ప్రభుత్వ బ్యాంకులు, ఇన్స్యూరెన్స్, ఇన్‌కం ట్యాక్స్ వంటి పలు ప్రభుత్వ అనుబంధ ఆర్థిక కార్యాలయాలు ఇక్కడకు రానున్నాయి. గతంలో హైదరాబాద్‌లో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ చంద్రబాబు హయాం లోనే ఏర్పాటు కాగా నేడు అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఆయన హయాంలో ఏర్పాటు కావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఒక గొప్ప మలుపు.. భారత దేశంలోని ముంబై, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, హైదరాబాద్ గచ్చిబౌలి తరహాలో, ప్రపంచ ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థలు, ఫిన్‌టెక్ కంపెనీలు, స్టాక్ ట్రేడింగ్ సర్వీసులు వంటి ప్రతిష్టాత్మక ఆర్థిక సంస్థల కేంద్రంగా నిలిచే ప్రణాళిక ఇది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రణాళికలో భాగంగా ప్రపంచస్థాయి వ్యాపార భవనాలు, డేటా సెంటర్లు, అంతర్జాతీయ సమావేశ కేంద్రాలు, బ్యాంకులు, ఫిన్‌టెక్ పార్కులు, స్టార్టప్ %డ% ఇన్నోవేషన్ జోన్లు ఏర్పాటు కాన్నాయి. ఇవన్నీ ఏర్పడటం వల్ల తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలతో సమానంగా లేదా వాటిని మించిన ఆర్థిక శక్తిగా ఆంధ్రప్రదేశ్ అవతరించనున్నది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వల్ల, లక్షలాది ఉద్యోగావకాశాలు, వ్యాపార విస్తరణకు, ఎకోసిస్టమ్, అంతర్జాతీయ పెట్టుబడులకు అమరావతి ముఖద్వారం కానున్నది.

## అమరావతికి ప్రపంచ స్థాయి గుర్తింపు..

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అనేది రాష్ట్ర భవిష్యత్‌కు, ఆర్థిక స్వావలంబనకు వేసిన శక్తివంతమైన పునాది. అమరావతి ప్రపంచ ఆర్థిక పటంలో కొత్త గుర్తింపుతో వెలిగే రోజు దగ్గరలోనే ఉన్నది. సింగపూర్, దుబాయ్, ముంబై, హైదరాబాద్ వంటి నగరాలు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో స్థానాన్ని సంపాదించుకున్నట్లే, అమరావతిని కూడా భారత నూతన ఫైనాన్షియల్ హబ్‌గా నిలబెట్టే సంకల్పం సీఎం చంద్రబాబుది. అమరా వతిలో ప్రపంచ స్థాయి వాణిజ్య భవనాలు, స్మార్ట్ ట్రాన్స్‌పోర్ట్, డేటా సెంటర్లు, హై-ఎండ్ ఐటీ %డ% ఫైనాన్షియల్ టెక్నాలజీ జోన్లు, స్టార్టప్, ఇన్నోవేషన్ వేదికలు ఏర్పాటు ఇవన్నీ కలిసి ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో గేర్ మార్చనున్నాయి. పెట్టుబడులు, వ్యాపారాలు విస్తరించి లక్షల్లో ఉద్యోగాలు కల్పించబడతాయి. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక శక్తిని నిర్మించే నూతన యుగంలో సీఎం చంద్రబాబు చూపుతున్న దూరదృష్టి అద్భుతం, ప్రశంసనీయం.

# సమస్యలు అనేకం... పరిష్కారాలే ప్రశ్నార్థకం!



చిన్న, పెద్ద ప్రభుత్వరంగ బ్యాంకులను విలీనం చేసే తదుపరి దశను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. భారత దేశానికి ప్రపంచ స్థాయిలో పోటీ పడగల పెద్ద బ్యాంకులు అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల పేర్కొనడం గమనార్హం. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ లేదా పునర్ వ్యవస్థీకరణ చేయాలని నీతీఆయోగ్ సూచించింది. ఎస్‌బీఐ, పీఎన్‌బీ, బీఓబీ, కెనరా బ్యాంకులను మాత్రమే ప్రభుత్వ నియంత్రణలో ఉంచాలని పేర్కొంది. దీని ద్వారా వికసిత్ భారత్- 2047 లక్ష్యాలకు అనుగుణంగా 20 అంతర్జాతీయ అగ్ర బ్యాంకుల జాబితాలో కనీసం రెండు భారతీయ ప్రభుత్వరంగ బ్యాంకులు చేరే అవకాశం మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం మంచిదే అయినా బ్యాంకింగ్ రంగంలోని ప్రధాన సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం చాలా అవసరమిప్పుడు!

## ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే ఎక్కువ

గడచిన పదేళ్లలో (2014-24) షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు మొత్తం రూ.16.35 లక్షల కోట్లు నిరర్థక ఆస్తులుగా ప్రకటించాయి. అందులో కేవలం రూ.2.69 లక్షల కోట్లు మాత్రమే, అంటే 16శాతమే వసూలైంది. ఈ నిరర్థక ఆస్తుల్లో ప్రైవేటు బ్యాంకుల వాటా కేవలం రూ.4.46 లక్షల కోట్లుకాగా, ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటా రూ.12.08 లక్షల కోట్లు కావడం గమనార్హం. ఎన్‌సీఎల్‌టీ, ఎన్‌సీఎల్‌ఏటీ, డీఆర్‌టీలలో వేలకొద్దీ కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. ఎన్‌సీఎల్‌టీలో 2024 జూన్ నాటికి 19,770 కేసులున్నాయి. సగటున కేసుల పరిష్కారానికి 716 రోజులు పడుతోంది. దివాలా, దివాలా కోడ్ (ఐబీసీ) కింద 2025 ఏప్రిల్ వరకు 3,400 కంపెనీల కేసులు పరిష్కారమయ్యాయి. రూ.3.58 లక్షల కోట్లు, అంటే మొత్తం బకాయిల్లో 32.1శాతమే వసూలైంది. 2023-24లో ప్రభుత్వం సంబంధిత చట్టాలకు 12 సవరణలు చేసి సుమారు 86 కీలక మార్పులు తీసుకొచ్చినా ఎన్‌సీఎల్‌టీ, డీఆర్‌టీ సభ్యుల నియామకంలో జాప్యం వల్ల ఆశించిన ఫలితాలు రాలేదు. సభ్యుల నియామకం సకాలంలో చెయ్యాలని సుప్రీంకోర్టు పలుమార్లు నిర్దేశించినా పరిస్థితి మెరుగు పడలేదు. బకాయి పడ్డ కంపెనీలను స్వాధీనం చేసుకుని, వాటి యాజమాన్యాన్ని మార్చి, మళ్లీ లాభాల బాటలో నడిపి, తద్వారా బ్యాంకులు తమ రుణాలను వసూలు చేసుకోవడానికి 2021లో బ్యాడ్ బ్యాంకు అనే సంస్థను ఏర్పాటుచేశారు. దీనిద్వారా రెండు లక్షల కోట్ల రూపాయల బకాయిలను వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటిదాకా బ్యాడ్ బ్యాంకుకు బదలాయించిన బకాయి రుణాల విలువ రూ.62వేల కోట్లు మాత్రమే. 2025 మార్చి నాటికి 1,629 మంది ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులు ప్రభుత్వరంగ బ్యాంకులకు రూ.1.62 లక్షల కోట్లు ఎగవేశారు. క్రెడిట్ కార్డులు, ఇంటర్నెట్ నేరాలే ఎక్కువగా ఉన్నాయని, నేరాల విలువలో రుణ బకాయిలు అధికంగా ఉన్నాయని, రుణ బకాయి నేరాలు ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే ఎక్కువని ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులపై రాజకీయ ఒత్తిళ్లు బలంగా ఉండటమే ఇందుకు కారణం. 2019 నుంచి దేశంలో కొన్ని బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు పతనమయ్యాయి. పీఎంసీ బ్యాంకు, ఎస్ బ్యాంకు, ఐఎల్ఎఫ్ఎస్, డీహెచ్ఎఫ్ఎల్‌లే ఇందుకు ఉదాహరణ. ఇటీవలి కాలంలో ఇండస్‌ఇండ్ బ్యాంకు రూ.1,500 కోట్ల నష్టాన్ని గోప్యంగా ఉంచినట్లు వెల్లడైంది. ఆర్‌బీఐ, సెబీల మధ్య సమన్వయ లోపమే వీటన్నింటికీ కారణం. నియంత్రణ సంస్థలకు స్వతంత్రత, ఆర్థిక స్వావలంబనతోపాటు, వాటి మధ్య మెరుగైన సమన్వయం అవసరం.

## పతనం వైపు నెట్టే లోపాలు

ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కేంద్రం పెట్టుబడి వాటాను తగ్గించి, వాటిలో జోక్యాన్ని తొలగించాలంటూ నాయక్ కమిటీ (2014) చేసిన ప్రతిపాదన ఇప్పటికీ అమలు కాలేదు. దీనివల్ల ప్రభుత్వరంగ బ్యాంకులపై ఆర్‌బీఐతోపాటు, ప్రభుత్వ నియంత్రణ కూడా కొనసాగుతోంది. ఇలాంటి ప్రధాన సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా, ప్రభుత్వరంగ బ్యాంకులను విలీనం చేసేసి, తద్వారా అంతర్జాతీయ పరపతి సాధించాలనుకోవడం ప్రయాసే. నిబంధనలు, వ్యవస్థల్లోని లోపాలు ఎంతటి పెద్ద బ్యాంకునైనా పతనం వైపు నెట్టే అవకాశం ఉంది. మన బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలు ప్రస్తుతం చిన్నగానే అనిపించినా, చిన్న రంధ్రం కూడా పెద్ద పడవను నిలువునా నీళ్లలో ముంచగలదన్న సత్యాన్ని విస్మరించకూడదు. కాబట్టి ప్రభుత్వం, ఆర్‌బీఐ ప్రభుత్వరంగ బ్యాంకులను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలి. బ్యాంకింగ్ రంగంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. కొన్ని గ్రహశకలాలు తరచూ భూమికి సమీపంగా వస్తూ ఒకింత ఆందోళనకు గురి చేస్తుంటాయి. పొరపాటున అవి పుడమిని ఢీకొంటే ఉత్పాతాలు తప్పవు. 6.6 కోట్ల సంవత్సరాల కిందట దాదాపు పది కిలోమీటర్ల

## పశ్చిమ నియోజకవర్గంలో అక్షయపాత్ర ఉదయం పోషకాహార కార్యక్రమానికి ప్రభుత్వ విప్ గణబాబు ప్రారంభించారు




పశ్చిమ నియోజకవర్గం,**కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం పోషకాహార కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభమైంది. 56వ వార్డు ఆర్.పీ.పేట జీ.వీ.ఎం.సీ పాఠశాలలో, 57వ వార్డు సుభాష్‌నగర్ ఎలిమెంటరీ పాఠశాలలో చిరుధాన్యాలతో తయారైన పోషకాహార చెక్కిలు , వేయించిన శనగలు, ప్రోటీన్ స్నాక్స్‌ను విద్యార్థులకు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ గణబాబు ప్రారంభించారు. అల్పాహారం తీసుకోకుండానే పాఠశాలకు చేరే విద్యార్థుల అవసరాన్ని గుర్తించిన అక్షయపాత్ర ప్రతినిధులు, వారంలో మూడు రోజుల పాటు ు మంగళవారం, గురువారం, శనివారం ు ఉదయం అసెంబ్లీ అనంతరం పోషకాహారాన్ని పంపిణీ చేసే విధంగా కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం 2025 డిసెంబర్ 2 నుండి 2026 మార్చి వరకు దాతల మద్దతుతో కొనసాగనుంది. స్పందనను పరిశీలించి వచ్చే విద్యాసంవత్సరం నుంచి వారంలో ఆరు రోజులు అమలు చేయాలనే ప్రణాళికను వెల్లడించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ 25 ఏళ్ల క్రితం బెంగళూరులో 1,500 మందితో ప్రారంభమై ప్రస్తుతం దేశవ్యాప్తంగా 78 వంటశాలల ద్వారా 23 లక్షల మందికి మధ్యాహ్న భోజనం అందిస్తోంది. విశాఖపట్నంలో ఈ సేవ 2008లో 7 పాఠశాలల్లో 5,440 మందితో ప్రారంభమై ప్రస్తుతం రెండు వంటశాలల ద్వారా 314 పాఠశాలల్లో 49,000 మందికి విస్తరించింది. రేపటి నుండి విశాఖ అర్బన్, ఆనందపురం, భీమునిపట్నం, గాజువాక, పెదగంట్యాడ, చిన్నగదిలి ప్రాంతాల పరిధిలోని పాఠశాలలకు చేరుతూ మొత్తం 49,000 మంది విద్యార్థులు ఈ ఉదయం పోషకాహార కార్యక్రమం ద్వారా లబ్ధి పొందనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యాశాఖాధికారుల పూర్తి సహకారం ఉంటుందని అక్షయపాత్ర ప్రతినిధులు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అక్షయపాత్ర ఫౌండేషన్ విశాఖ రీజినల్ ప్రెసిడెంట్ నిష్కించన భక్తదాస, 56వ వార్డు కార్పొరేటర్ శరిగడం రాజశేఖర్, 57వ వార్డు కార్పొరేటర్ మురువాణి, ఎంఈఓ దివాకర్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అవగాహన లోపంతో సైడ్ డ్రైనేజ్ కాల్వలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

### బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు గాజులు నిరంజన్

### కనీసం పర్యవేక్షించని మున్సిపల్ అధికారులు!




పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ కాలువల నిర్మాణంలో నాణ్యత లేదని, కరెంటు స్తంభాలు తొలగించకుండానే స్తంభాన్ని మధ్యలో ఉంచి డ్రైనేజీ కాలువ నిర్మాణం చేయడం ఆ కాంట్రాక్టర్ నిర్మాణానికి అవగాహన శైలికి నిదర్శనమని పరకాల లో నిర్మిస్తున్న సైడ్ కాలువలపై సంబంధిత అధికారులు వెంటనే పర్యవేక్షించి నాణ్యమైన కాలువాల నిర్మాణానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, జిల్లా నాయకుడు కుక్కల విజయ కుమార్, ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, కార్యదర్శి దార్న సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభలో తమ సహచర సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు చైర్మన్ సీ.పీ.రాధాకృష్ణన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న వారే రాజ్యసభ చైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తారన్న విషయం తెలిసిందే. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన సందర్భంగా ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంగళవారం చైర్మన్ ఛాంబర్ లో రాధాకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియాజేశారు.

## విద్యారంగ ఉన్నతికై ఎస్టీయు కృషి అభినందనయం.

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి.



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** విద్యారంగ ఉన్నతికై ఉపాధ్యాయ సంక్షేమానికై ఎస్టియు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం ఉదయం పులివెందులలోని ఆయన నివాసంలో ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షులు సంగమేశ్వర్ రెడ్డి మరియు ఎస్ టి యు పులివెందుల మరియు వేంపల్లి రీజియన్ నాయకులు ఆయనను కలిసి డిసెంబర్ 13 మరియు 14వ తేదీలలో కడప నగరంలో నిర్వహించనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు మరియు విద్యా సదస్సు కార్యక్రమాలకు ఆయనను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను ఎమ్మెల్సీ



దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మూల్యాంకన విధానము ప్రశ్న పత్రాల రూపకల్పన లోపభూయిష్టంగా ఉందని రాబోయే విద్యా సంవత్సరం ఈ విధానాన్ని రద్దు చేయాలని,ఎస్ఎస్సి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక సెలవు రోజుల్లో మినహాయించేలా మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని బదిలీ చట్టం ద్వారా జూన్ నెలలో బదిలీ అయినఉపాధ్యాయుల్లో ఇంకా జిల్లాలో 179 మంది రిలీవ్ కాలేని అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి స్థానంలో విద్యా వాలంటీర్ల నియామకని కృషి చేయాలని కోరడం జరిగింది. అలాగే కడప నగరంలో డిశంబరు 14 వ తేదీన విద్యాసదస్సు నిర్వహించనున్న నేపథ్యంలో డివిజనల్ లెవెల్ క్రికెట్ పోటీలను 12 లేదా 13వ తేదీల్లో మార్పు చేసేలా చూడాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందిస్తూ అకడమిక్ సమస్యల పట్ల ఎస్టియు సూత్రబద్ధ పద్ధతిలో సూచనలు చేస్తుందని అభినందిస్తూ ఎస్టియు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు బండి సుధాకర్ రెడ్డి ఎస్ దాదా పీర్ అంగడి నాగేంద్ర మహేశ్వర్ రెడ్డి శివారెడ్డి ఆలీ మునిబాబు, జనార్ధన్ రెడ్డి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భాగవత సప్తాహం మోక్షప్రాప్తికి సోపానం.

### రామాయణం ,మహాభారతం ,మహాభాగవతం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు.

### ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు.

### భాగవతులకు కళాకారుల పింఛన్ కల్పించాలి.

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి.




సింహాద్రిపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవునికి అన్నీ ఉన్నప్పటికీ అశాంతితో అలమటిస్తున్నాడని, అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు ,ఆధ్యాత్మిక సన్నివేశాలు ,ఆధ్యాత్మిక వ్యక్తులతో సమాలోచనలు ప్రశాంతిని కలిగిస్తాయని రాజ్యసభ మాజీ సభ్యులు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు .మంగళవారం అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రాంగణంలో భాగవత సప్తాహం కార్యక్రమం జరిగింది. డాక్టర్ తులసి రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, మహా భాగవతం పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సమాజానికి దిక్సూచిగా పనిచేస్తున్నాయని అన్నారు .రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం కాగా, మహాభారతం ధర్మశాస్త్రం కాగా ,మహా భాగవతం మోక్షశాస్త్రమని తులసి రెడ్డి అన్నారు .శ్రీ మహావిష్ణువు దశావతారాల లీలా గాధ వైభవ వర్ణనే మహా భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు ,ధ్రువుడు, ముచికుందుడు , అంబరీష్యుడు ,కుచేలుడు మొదలగు భాగవతుల కథల ద్వారా ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమే భాగవతం అన్నారు .భాగవతాన్ని భక్తితో చదివినా, విన్నా , మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.కలియుగ ఆరంభంలో గంగా నది తీరాన భాగవత సప్తాహాన్ని నిర్వహించి అర్జునుని మనవడైన పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి.అదేవిధంగా నార్పల మండల కేంద్రంలో గత వారం రోజులుగా దంతలపల్లి భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. భాగవతులు నిరంతరం భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొంటూ ఆధ్యాత్మిక పరిమళాలను సమాజంలో ప్రసరింప చేస్తున్నారని ,సమాజంలో శాంతి సుస్థిరితలను కలిగిస్తున్నారని, వారిలో చాలామంది ఆర్థిక స్తోమత లేని వారని ,కాబట్టి కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించినట్లే భాగవత కళాకారులకు కూడా ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు భాగవత సప్తాహం కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్రస్వామి, దంతలపల్లి భాగవత సమాజం ఉపాధ్యక్షులు నరేంద్ర నాయుడు, చిన్న బయ్యన్న ,నారాయణప్ప , దత్త రాజ మునీంద్ర స్వామి,చిన్న సుబ్బయ్య స్వామి, శ్రీనివాస నాయుడు, చంద్రారెడ్డి ,పెద్దిరెడ్డి, శివనాగిరెడ్డి ,బాలకృష్ణారెడ్డి ,సాకే శంకర్ ,బండారు వెంకటేశు, ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు తదితర భాగవతులు పాల్గొన్నారు.

## బయో మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి



వరంగల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ రాంపూర్ మున్సిపల్ డంపింగ్ యాడ్ సమీపంలో నూతనంగా బయో మైనింగ్ ప్రాజెక్టును మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మడికొండ డంపింగ్ యార్డు అంశంపై తాను అసెంబ్లీలో ప్రసంగించానని, హైదరాబాద్ నగరం నుండి ఓరుగల్లుకు వస్తుంటే ముఖద్వారం మడికొండ అని, డంపింగ్ యార్డ్ తో చాలాసార్లు ఫాగ్ మాత్రమే కనిపించేదని, డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు అనేకమార్లు ధర్నాలు చేశారని, తనకు వినతి పత్రాలు అందజేశారని, బయో మైనింగ్ మిషన్ల ద్వారా చెత్త నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. త్వరలోనే మడికొండ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతంగా పరిష్కరించ బడుతుందని, ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డంపింగ్ యార్డ్ సమస్యపై సీఎం మాట్లాడారని, డంపింగ్ యార్డ్ వల్ల ఫామ్ అయ్యే ఫాగ్ తో ప్రమాదాలు జరుగుతున్నాయని, డంపింగ్ యార్డ్ సమస్య గుది బండగా మారిందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వరంగల్ నగర సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన ఓరుగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతుందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, మామునూరు ఎయిర్ పోర్టు, స్పోర్ట్స్ స్కూల్, ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఓరుగల్లులో జరుగు తున్నాయని, ఓరుగల్లు ప్రజలు ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి 1/3 నిధులు కేటాయించాలని, విలీన గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, విలీన గ్రామాల నుండి అధికంగా రెవెన్యూ, క్యాంపు డ్యూటీ మున్సిపల్ కార్పొరేషన్ కు వస్తుందని, వెళ్లిన గ్రామాల అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే ఊరుకోనని, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో నష్టపోయిన ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యటించి బాధితులకు అండగా నిలిచారని, ఇండ్లలోకి నీరు చేరిన వారికి 15 వేల రూపాయలు, రేషన్ అందించామని, మేము నాయకులుగా కాదు ప్రజా సేవకులుగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని హైదరాబాద్ హైడ్రా మాదిరిగానే వరంగల్లో హైడ్రా తీసుకువస్తే ఆక్రమణకు గురైన చెరువులు, నాళాలు తొలగిపోయి వరంగల్ నగరం సేఫ్ గా ఉంటుందని, హైడ్రా తీసుకురావాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. హైడ్రాపై కొంతమంది నేతలు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మలేదని, అసత్య ప్రచారాలు చేసే వారి చెంప చెల్లుమనిపించారని, బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు మడికొండ గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోమ పుట్టరాదు - దోమ కుట్టరాదు.

### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్



వేముల **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న ఆశా మీటింగును జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆశా కార్యకర్తలకు తగు సూచనలు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నాయి కాబట్టి ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అని, తోట్లు, నీటి డ్రమ్ములు, నీరు నిల్వ ఉంచుకొనే ఇతర పాత్రలపైన మూతలు ఉంచాలి అని, ఒక దోమ ఒక్కసారికి వంద నుండి రెండు మూడు వందల వరకు గుడ్లు పెట్టును కావున దోమను లార్వా దశలోనే అంతం చెయ్యాలి అని .దోమ గుడ్లు సాధారణంగా నీటి ఉపరితలంపై పెడతాయి.దోమ యొక్క జీవన చక్రం నాలుగు దశల్లో జరుగుతుంది.గుడ్డు దశ, లార్వా దశ, ప్యూపా దశ, తర్వాత పెద్ద దోమగా మారుతుంది.పెద్ద దోమ దశ నీటినుంచి బయటకు వచ్చి ఎగరడం మొదలు పెడుతుంది. దోమల ద్వారా వచ్చే ప్రధాన వ్యాధులు,ఏడిస్ దోమ ద్వారా డెంగ్యూ, చికున్‌గునియా,అనోఫిలిస్ దోమ ద్వారా మలేరియా,క్యులెక్స్ దోమ ద్వారా ఫైలేరియాసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ మొదలగు వ్యాదులు వస్తాయి అని డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్:శరణ్య, డాక్టర్ ఆఫ్రిన్, సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, సి.హెచ్. ఓ.అరుణ కుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేష్, హెల్త్ ఎడ్యుకేటర్. ఉషారాణి, సూపర్ వైజర్ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బేస్ బాల్ లో -అంకాలమ్మ గూడూరు విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్




సింహాద్రిపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న భాను కుమార్ అనే విద్యార్థి నవంబరు 29,30, డిసెంబర్ 1 వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరిగిన అండర్ -14 బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో భాను కుమార్ పాల్గొని రాష్ట్ర స్థాయి సిల్వర్ మెడల్ సాధించాడు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం సిల్వర్ మెడల్ రాణించటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .

## పులివెందుల హాస్టల్ వ్యవస్థపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేక సమీక్ష

### విద్యార్థుల పొట్ట కొడితే సహించేది లేదు.

### హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు"



పులివెందుల, **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** పులివెందుల ఆర్ అండ్ బి వసతిగృహంలో మంగళవారం పులివెందుల నియోజకవర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల మొత్తం 22 హాస్టల్ వార్డెన్లతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో హాస్టళ్లలో అందిస్తున్న ఆహార నాణ్యత, ఆహార పట్టిక అమలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల భద్రత, శుభ్రత,వసతి సౌకర్యాలులి వంటి అంశాలపై వివరాలు సేకరించారు.విద్యార్థుల సంక్షేమ విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. "విద్యార్థుల పొట్ట కొడితే సహించేది లేదు. హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు" అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి హెచ్చరించారు. అన్ని హాస్టళ్లలో వచ్చిన సమస్యలను ఒక్కో వార్డెన్ నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, సమయానుసారం ఆహార సరఫరా, అవసరమైన మరమ్మతులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## కుర్లి లలితమ్మ నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు




పులివెందుల**కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన కుర్లి లలితమ్మ (72 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు మధుసూదన్ రెడ్డి,కోడలు లక్ష్మి తులసి,కుమార్తెలు చంద్రకళ, లక్ష్మీదేవి,తమ్ముడు గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ తో కలిసి మృతురాలి స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వం తో బాధపడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక పోతున్న ఇద్దరు అంధులకు చూపు ఇచ్చి మరణించిన కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి నేత్రదానం చేసేందుకు 9966509364 కి సమాచారం ఇవ్వవలసినది గా ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు రవీంద్రారెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## అయ్యప్ప క్షేత్రంలో అన్నప్రసాద వితరణ చేసిన తాజా మాజీ కౌన్సిలర్ పూర్ణాచారి దంపతులు



పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పరకాల పట్టణ 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి దంపతుల ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం ఘనంగా జరిగినది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, హనుమకొండ, నడికూడ మండలాల నుండి భారీ సంఖ్యలో చేరుకున్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించి, పూర్ణచారి కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కన్నె స్వాములు అయ్యప్పభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తజన సందోహంతో హరిహర క్షేత్రం పుణ్యక్షేత్ర వాతావరణాన్ని సంతరించుకుంది.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి

### కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు



పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** బిజెపి రాష్ట్ర నాయకుడు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయడానికి ముఖ్యంగా మెజారిటీ పంచాయితీలను గెలిపించుకోవాలని లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో బాగంగా నియోజకవర్గంలోని సంగెం మండల పరిధిలోని సంగేం హెడ్ క్వార్టర్స్ కృష్ణానగర్, కుంటపల్లి, గవిచెర్ల, ఆశాలపల్లి, తీగరాజు పల్లి, సోమ్లా తండా గ్రామాల సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేయించడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమని, అందుకే పరకాల నియోజకవర్గం బిజెపి సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. గ్రామ వార్డు మెంబర్ స్థాయి నుండి జెడ్పీటీసీ వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను సక్రమంగా వినియోగించడం లేదని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు సూచించారు.

## బిఆర్ఎస్ నుంచి రెబల్ గా కాంట్రాక్టర్ బరిలోకి గతంలో అభివృద్ధి పనులు చేసిన వ్యక్తిగా వినిపిస్తున్న పేరు




ఆత్మకూర్/ **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** మండలం: నీరుకుళ్ళ గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల వేళ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బిఆర్ఎస్‌కు చెందిన స్థానిక కాంట్రాక్టర్, బి ఆర్ ఎస్ పార్టీ అధికారిక అభ్యర్థిని ఎదిరిస్తూ రెబల్‌గా బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జోరుగా వినిపిస్తుంది. ఈ కాంట్రాక్టర్ గతంలో చెక్ డ్యాములు, రోడ్డు నిర్మాణ పనులు, గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేయించి, సమస్యలు వెంటనే పరిష్కరించే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాడు. ఆ అనుభవం, గతంలో చేసిన పనులు ఇప్పుడు ఆయనకుమంచి పేరున్న వ్యక్తిగా గ్రామంలో చర్చ సాగుతోంది. పార్టీ నుండి తిరుగుబాటు చేయడం పై నేతల్లో అసంతృప్తి ఉన్నా, గ్రామ ప్రజల్లో మాత్రం ఆయన అభ్యర్థిత్వం ఆసక్తికర చర్చలకు దారితీస్తోంది. రెబల్ పోటీతో నీరుకుళ్ళ గ్రామ ఎన్నికలు మరింత హెూరాహెూరీగా మారనున్నాయి.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఉర్దూ విద్యార్థులు




వేంపల్లె**కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు అ పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అండర్ - 14 క్రీడా పోటిలకు వేంపల్లెకు చెందిన ప్రభుత్వ ఉర్దూ పాఠశాల విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో 8వ తరగతికి చెందిన మన్సూర్, బాలికల విభాగంలో బిందు మాధవి అనే విద్యార్థులు మూడవ స్థానంలో రాణించినట్లు తెలిపారు. అండర్ - 17 లో పదవ తరగతికి చెందిన నూరుల్లా అనే విద్యార్థి కూడ రాష్ట్ర స్థాయి పోటిల్లో రాణించినట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులను మంగళవారం పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, పిడిలు షాహిన్, సివిఎస్ రాయుడు లు అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నివారణ పై అవగాహన ర్యాలీ




వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** స్థానిక వేంపల్లె గ్రామంలోని ప్రజలను చైతన్యం కల్పించేందుకు ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీని చేపట్టారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ ఆవరణంలో రెడ్ రిబ్బన్ క్లబ్ అండ్ యూత్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోస్టర్, పెయింటింగ్ ప్రజెంటేషన్, రంగోలి పోటీలు చేపట్టారు. అలాగే వేంపల్లెలోని ప్రధాన రహదారి గుండా నాలుగు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని కోరారు. ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచేందుకు సదస్సు లు ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. అనంతరం పోటిల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ , డాక్టర్ గంగాధర్, డాక్టర్ నాగలక్ష్మి దేవి, డాక్టర్ రామకృష్ణ, అరవింద్, షఫీవుద్దీన్, డాక్టర్ మాధవరావు, రాజారెడ్డి, రేష్మ, పీడీ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాప్రదాత పాలెం దొరస్వామి నాయుడుకు ఘన నివాళి



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** పులివెందుల పట్టణంలోని స్థానిక అహెూబిలాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థల ప్రదాత, విద్యా ప్రదాత అయిన పాలెం ప్రసాద నాయుడు శత వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీకృష్ణదేవరాయ బలి సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి భలే సంఘ అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను ప్రతి ఒక్కరికి అందించాలని తపనతో అహెూబిలాపురంలో ఉన్న స్కూలుకు స్థలము ఇచ్చి మరియు చిన్నగా స్కూలు కట్టించి ఎంతోమందికి విద్యను అందించిన గొప్ప మహానుభావుడు మన నుండి దూరమై 100 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఆయనకు నివాళు లర్పించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు, సర్వేశ్వరుడు, బాబు, సాగర్ బాబు, అల్లం చిన్న రంగనాయకులు, రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే పార్టీ సంస్థాగత ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలి

### జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పిలుపు



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** వైకాపా పార్టీఅధ్యక్షులు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనల ప్రకారం పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీ బుధ వారంఉదయం 09:30గంటలకు పులివెందుల పట్టణం కదిరి రోడ్లోని ఎస్సీ ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లోనిర్వహించే సమా వేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆనందోత్సాహాల నడుమ క్రిస్మస్ వేడుకలు

### కేక్ కట్ చేసిన ఎలమంచిలి కిరణ్



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** విజయనగరంలోని సిటీ చర్చ్ నందు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యునైటెడ్ క్రిస్మస్ కార్యక్రమం ఆనంద ఉత్సాహాల నడుమ ఘనంగా జరిగింది.ముఖ్యఅతిథిగా బిషప్స్ డయాసిస్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేసి క్రిస్మస్ కేక్ కటింగ్ అనంతరం క్రిస్మస్ వర్తమానాన్ని వివరించారు .ఆయన మాట్లాడుతూ ప్రతి క్రైస్తవునికి దేవునికి లోబడే గుణం కలిగి ఉండాలని, అటువంటి గుణం కలిగిన యోసేపు ను బెత్లెహేములో ఏసుప్రభు పుట్టడానికి వారిని వాడుకున్నాడని,గొర్రెల కాపరులు చే ఈ వర్తమానాన్ని లోకానికి చాటించారని దేవుని సువార్తను అందించారని అన్నారు. అనంతరం దాదాపు 200 నంది పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ని ఘనంగా సత్కరించారు. బొబ్బిలి ప్రాంతము నుండి వచ్చిన అతిథులు బొబ్బిలి చిహ్నమైన వీణ ని ఆయనకు బహూకరించారు ఈ కార్యక్ర మానికి బిషప్ జాన్ మోసెస్ అధ్యక్షత వహించగా, రెవరెండ్ అనిల్ పాల్. మోసెస్, బిషప్ జాన్ పాల్, అమెరికా దేశము లోని వరల్డ్ బ్యాంక్ జాస్మిన్ మీసారపు , డోనాల్డ్ లాజరస్ గొల్లపల్లి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి

### శెట్టిపల్లి కి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలి

### రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్





తిరుపతి కలెక్టర్ **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కోరారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో విసి హాల్ నందు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశ కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర




ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని, దీన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకుఅదనంగా 270.23 చదరపు కిలోమీటర్ల కు విస్తరించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు తమ సంపూర్ణ తోడ్పాటును అందించాల్సి ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ శెట్టిపల్లి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఇందుకు సంబంధించి నిర్ణీత గడువులోగా సంబంధిత లబ్ధిదారులకు పట్టాలను అందజేయాలన్నారు. జనవరి 2026 సంవత్సరంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. అందరికీ ఇల్లు కార్యక్రమానికి సంబంధించి భూ సేకరణ కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలన్నారు టిడ్కో గృహాలకు సంబంధించి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 22ఏలో ఉన్న భూములు ఎండోమెంట్ పరిధిలో లేకుంటే అలాంటి భూములు 22ఏ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయాల నిర్మాణానికి, కోట, వాకాడు, బాలాయపల్లి, వెంకటగిరి,ఒజిలీ ,పెల్లకూరు,సత్యవేడు,తొట్టంబేడు, నాగలాపురం, నారాయణవణం కార్యాలయాల మరమ్మతులకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా చర్యలు చేపడతామన్నారు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.... మొంతా తుఫాను సందర్భంగా జిల్లాలో తీసుకున్న తుఫాను నివారణ చర్యలలో భాగంగా 36 రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 627 కుటుంబాలకు156.75 క్వింటాళ్ల బియ్యాన్ని, మత్స్యకారులకు చెందిన 4098 కుటుంబాలకు 2049 క్వింటాళ్ల బియ్యాన్ని,2295 చేనేత కుటుంబాలకు1147.50 క్వింటాళ్ల బియ్యాన్ని అందించామన్నారు. తుఫాన్ సందర్భంగా 70 రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. నవంబర్ ఆరో తేదీన కెవిబి పురం మండలం, ఓలూరు రాయలచెరువు తెగిపోవడంతో పోలీసు రెవెన్యూ ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపట్టామన్నారు.నాలుగైదు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు.ఇందుకోసం 3.50 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని అందించామన్నారు. శెట్టిపల్లి కి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని, ఈనెల 22వ తేదీలోగా అన్ని పనులను పూర్తి చేసి పట్టాలను కూడా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కోసం 10 లక్షల జనాభా ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారన్నారుఇందుకోసం తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట ,ఏర్పేడు, ఆర్ సి పురం లకు చెందిన 63 గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదించామని 13 గ్రామ పంచాయతీలు మాత్రమే ఆమోదం తెలిపారన్నారు. హాతీ రాంజీ మఠం సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. జిల్లాలో అందరికీ ఇల్లు కార్యక్రమంలో గృహాలను మంజూరు చేసేందుకు భూసేకరణకు వెళ్లాల్సి వస్తుందన్నారు. స్వర్ణముఖి నది ,తొండవాడ ప్రాంతాలలోని ఆక్రమణలను తొలగించేందుకు సర్వే చేపడుతున్నామన్నారు. అలాగే స్వర్ణముఖి నది సుందరీ కరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సూచించారన్నారు సింహాచలం కండ్రిగ రిజర్ ఫారెస్ట్ ల్యాండ్ ఉందని, ఇంతకుముందు ఆ గ్రామస్తులకు డీకేటి పట్టా ఇచ్చారని, అయితే ఇటీవల కోర్టు వాటిని రద్దుచేసి ఇతర ప్రాంతాల్లో పట్టాలు ఇవ్వాలని సూచించారన్నారుఇందుకోసం సుమారు 200 ఎకరాల భూమి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పరిధిలోని కలువాయి మండలాన్ని అలాగే నెల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని సైదాపురం ,రాపూర్ మండలాలను తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ లో కలిపేందుకు గజట్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. 2026 జనవరి నెలలో ఫ్లెమింగో ఫెస్టివల్ను పెద్ద ఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సుమోటోగా కాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 2,32,955 మందికి చేశామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఏర్పేడు- పూడి మధ్య బైపాస్ లైను, గూడూరు - రేణిగుంట మధ్య మూడవ లైను, తిరుపతి - కాట్పాడిమధ్య డబుల్ లైన్ ,అలాగే సదరన్ రైల్వే పరిధిలో అరక్కోణం- రేణిగుంట మధ్య మూడు మరియు నాలుగు లైన్లు, గుమ్మిడి పూండి- గూడూరు మధ్య మూడు, నాలుగు లైన్లు6666.35 కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్మించనున్నారని వీటి భూసేకరణ కోసం నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకుని 2026 మార్చి 31 లోపు భూసేకరణను పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 16 తాసిల్దార్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే జిల్లాలో విఐపి మరియు వివిఐపి కార్యక్రమాలకు చెల్లించాల్సిన 6.45 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా సమీక్షా కమిటీ మీటింగ్ గౌరవ ఇంచార్జ్ మంత్రివర్యులు మరియు రెవెన్యూ శాఖా మాత్యులు అనగాని సత్య ప్రసాద్ గారి అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధికారుల సమక్షంలో అన్ని రకాల సమస్యలపై సమీక్షించడం జరిగిందన్నారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమీక్షలో ప్రతి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా అధికారులకు కూడా ప్రతి సమస్యను తగిన సమయంలో ఏ విధంగా పరిష్కారం చేయాలి అనే నిజంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. మంత్రిగారు సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో అధికారులకు సూచించామన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు మాట్లాడుతూ ఈరోజు జరిగిన సమావేశంలో దాదాపుగా 36 శాఖలపై అధ్యయనం చేయడం జరిగిందన్నారు. మునుపటి రివ్యూలో ఏమైనా పరిష్కారం కానీ సమస్యలు ఇంకా ఉంటే ఎలా చేస్తే బాగుంటుంది చర్చించుకొని ఒక కార్యచరణ రూపొందించుకొని వాటిని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతిని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని ముఖ్యమంత్రి గారు ఎప్పటినుంచో అంటున్నారని మున్సిపల్ కౌన్సిల్ లో కూడా అప్రూవల్ రావడం జరిగిందన్నారు. రాబోయే తరాలకు మంచి చేయాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎప్పుడు ఆలోచిస్తు ఉంటారని అన్నారు తిరుపతి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేది ఒక మంచి పరిణామంగా భావించాలన్నారు అలాగే ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు అయిన మొంతా తుఫాను, రాయల చెరువు సంఘటనలలో అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు అందరూ ఎక్కడ కూడా నష్టం లేకుండా ముఖ్యమంత్రి గారు ఆశించినట్టుగా క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రాణ నష్టం లేకుండా చూడడం అభినందనీయమన్నారు. మరీ ముఖ్యంగా రాయల చెరువు కు గండిపడటంతో 9 అడుగుల నీళ్లు రావడం నిజంగా చాలా ఆశ్చర్యకరమైన విషయం అని ఇలాంటి సందర్భాల్లో కూడా అక్కడ ఉన్నటువంటి ఎస్పై కావచ్చు అతని కింద ఉన్నటువంటి కానిస్టేబుల్స్ ఇంకా పిఎస్ఐ అందరూ కూడా స్పాంటేనియస్ గా స్పందించి సైరన్లు వేసి అందరిని కూడా సురక్షితంగా తరలించినందుకు వాళ్ళందరినీ కూడా అభినందించాలన్నారు అలాగే రెవెన్యూ సిబ్బంది కూడా సకాలంలో అక్కడికి వెళ్లి ఎలాగైతే మంతా తుఫానులో అందరిని ఆదుకున్నారో రాయల చెరువు సంఘటనలో కూడా భాగమై అక్కడున్న వారిని రక్షించడం అభినందదగ్గ విషయం అన్నారు వారు రీ లొకేషన్ కోరుకుంటున్నారని కలెక్టర్ గారు తమ దృష్టికి తెచ్చారని అది గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా ఉండటానికి కావలసినటువంటి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు హెల్తీ వెల్తీ ఎన్విరాన్మెంట్ ఉండాలని ఎకో సిస్టం ఉండాలని ఉద్దేశంతో గత సంవత్సరం సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. ఇదే తరహా రాష్ట్రవ్యాప్తంగా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు మరిన్ని కార్యక్రమాలు తిరుపతిలో చేపట్టాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారని అందులో భాగంగానే పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నదులు చెరువులు సుందరీకరణ చేపట్టి వారు రెండు మూడు రోజులు పర్యటించడానికి వీలుగా వసతి సౌకర్యం కల్పించాలని ఆలోచన దృక్పథంలో ఉన్నారని అన్నారు తిరుపతిలో రెవెన్యూ పరిశ్రమల ద్వారా 40 శాతం వస్తే పర్యాటకం ద్వారా 60% వస్తోందని 40% రెవెన్యూని బలపరుస్తూ పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి పరచాల్సి ఉందని అన్నారు రెవిన్యూ సమస్యలైన మఠం భూములు దేవాలయ భూములు ఉన్నాయో వీటిపై రెవెన్యూ దేవాదాయ శాఖ మంత్రివర్యులు సమక్షంలో సమావేశాలు నిర్వహించి న్యాయపరమైన సలహాలను తీసుకుని ముందుకెళ్తామన్నారు తిరుపతి జిల్లాలో అటవీ భూముల్లో బౌండరీస్ డిస్ప్యూట్స్ చాలా ఉన్నాయని అక్కడ పేదవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని పేదవాడి హక్కులు కూడా కాపాడే దిశలో తప్పకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. మరి ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ సమస్య లో మేజర్ గా ఉన్నటువంటి సమస్య గంజాయి కాబట్టి ఎస్పీ గారు అద్భుతంగా ఈ సమస్యపై ఉక్కు పాదం మోపారని ఎక్కడ కూడా యువత చెడుత్రోవ పట్టకూడదనే ఉద్దేశంతో గంజాయి తరలింపులపై దృష్టి పెట్టి అట్టివారిపై కఠినతరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రౌడీయిజం అనేది లేకుండా రౌడీయిజం ఉండకూడదు అనే లక్ష్యంతో పోలీసు వారు కూడా అద్భుతంగా పనిచేస్తున్నారని అన్నారు హంద్రీనీవా నుంచి కళ్యాణి డాం కి ఎలాగైతే 126 కోట్ల రూపాయలతో దానిద్వారా రాబోయే రోజుల్లో చుట్టుపక్కల చెరువులు కూడా తద్వారా తిరుపతి చుట్టుపక్కల నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే ఎప్పటినుంచో ఉన్నటువంటి శెట్టిపల్లి సమస్య ను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారం అయ్యే విధంగా కలెక్టరు మరియు కమిషనర్ తుడా చైర్మన్ గారు పక్క ప్రణాళికతో ముందుకు వచ్చి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అలాగే శెట్టిపల్లిని ఒక మోడల్ టౌన్షిప్ గా అభివృద్ధి చేస్తామన్నారు తిరుపతి పట్టణవాసులు రైల్వే జోన్ కావాలని అడుగుతున్నారని దీనిపై ముఖ్యమంత్రి గారు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంవత్సరంలో మన రాష్ట్రానికి సుమారు 6000 కోట్లతో ఘనమైనటువంటి రైల్వే ప్రాజెక్టు రావడం చాలా హర్షణీయమన్నారు. రైతులు కూడా ఎక్కడా బాధపడకుండా యూరియా కూడా సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక రైతుకి ఎకరాకు మూడు బస్తాలు అందేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. గూడూరు నియోజకవర్గం నెల్లూరులో కలపాలని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు కోరారని భౌగోళికంగా గూడూరు నెల్లూరు దగ్గర ఉన్నప్పటికీ కూడా వివిధ కారణాల రీత్యా గూడూరుని తిరుపతిలో కలపడానికి కారణాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, దుగ్గరాజపట్నం పోర్టు అభివృద్ధి దిశగా ఉంది కనుక రానున్న రోజుల్లో తిరుపతి మరింత అభివృద్ధి చెందడానికి ఇది కీలకం కానుందని అన్నారు ఐదు మండలాలకు సంబంధించి గూడూరుకు నేషనల్ కనెక్టివిటీ ఉన్నదని అన్నారు. దీనిపై ఇంకా అబ్జెక్షన్స్ ఉంటే పెట్టుకోవచ్చని అది గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. సిలు బల్లి కల్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రహ్మణ్యం, చంద్రగిరి, సూళ్లూరుపేట తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు ఎమ్మెల్యేలు పులివర్తి నాని అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకృష్ణ పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డి సి సి చైర్మన్ రాజశేఖరరెడ్డి, వన్నియకుల క్షత్రియ కోఆపటివ్ చైర్మన్ రాజన్, డిసి ఎమ్ సి చైర్మన్ నాగేశ్వరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి రావు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ బొమ్మన, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ కమీషనర్ ఎన్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్షీ, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి బాబా జిల్లా రెవెన్యూ అధికారి జి నర్సింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట,ఆర్టీవోలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజమాండ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, డీపీ ఓ సుశీలా దేవి, డ్వామా పిడి శ్రీనివాసరావు, సి పి ఓ వెంకటేష్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఈ ఓ, కుమార్, ప్రసాద్ రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఎక్సైజ్ నాగమల్లేశ్వర రావు, ల్యాండ్ అండ్ సర్వే శాఖ అధికారి, అరుణ్ కుమార్, ఆర్ టి ఓ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఎస్ ఇ రాజా నాయక్ విద్యుత్ శాఖ, సివిల్ సప్లై, డి ఎల్ డి ఓ, సంక్షేమ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారి, గృహనిర్మాణ శాఖ, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ అధికారి వ్యవసాయశాఖ అధికారి టూరిజం, జిల్లా అధికారులు. తదితరులు పాల్గొన్నారు

## వాతావరణంలో మార్పు వచ్చింది అప్రమత్తంగా ఉండండి

### హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** వాతావరణంలో మార్పు వచ్చింది అప్రమత్తంగా ఉండాలని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్ తెలియజేశారు. మంగళవారం కరకంబాడి గ్రామపంచాయతీ పరిధిలోని గుండాల కాలవ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పు వచ్చింది కాచి వడపోసిన నీళ్లను తాగాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్ల నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నిల్వ ఉండడం ద్వారా దోమలు ఉత్పత్తి అయ్యి సీజనల్ వ్యాధులైన డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అవగాహన కల్పించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలన్నారు. వారంలో ఒకరోజు" డ్రై డే ఫ్రైడే"కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అందరము సమిష్టిగా వ్యాధుల నివారణ కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, ఏ.ఎన్.ఎం .మంజుల, ఆశా కార్యకర్త మాధవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆల్ ఇండియా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ .



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** సిఐటియు 18వ అఖిల భారత మహాసభల పోస్టర్ ను యశోద నగర్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. జయ చంద్ర, టి .సుబ్రమణ్యం మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. జనవరి 4వ తేదీ పెద్ద ఎత్తున జరుగుతున్న బహిరంగ సభకు ఉద్యోగ, కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మోడీ పాలనలో కార్మిక హక్కులకు భద్రత లేదని, పోరాడి సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్స్ పేరుతో కాలరాస్తున్నాడని విమర్శించారు. దేశంలో ఉన్న80 కోట్ల కార్మికుల ప్రయోజనాలను పక్కనపెట్టి కార్పోరేట్ల ప్రయోజనాల కోసం, కార్మిక శక్తిని దోచుకోవడానికి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారని అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నియంత పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. అఖిల భారత సిఐటియు మహాసభలలో ఉద్యోగ ,కార్మికులు ఎదుకుంటున్న సమస్యలపై చర్చించి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. కనీస వేతనం 26వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను, టీటీడీలో పనిచేస్తున్న పదహారువేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టక తప్పదు అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ జి. బాలసుబ్రమణ్యం, పి మునిరాజా, కే వేణుగోపాల్, గండికోట నాగ వెంకటేష్, ఈ ఎస్ కుమార్, కె.గుణశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్.డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు చేసుకోండి.= ఎం ఈ ఓ వి మార్కండేయ నాయుడు.



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** మండలంలోని సొరకాయలపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న సాంఘిక శాస్త్ర సబ్జెక్టు తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు వి మార్కండేయ నాయుడు, జయవేలు లు కోరారు. మంగళవారం ఎంఆర్సి కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర సబ్జెక్ట్ బోధన చేయటానికి టెట్, డీఎస్సీ అర్హత పొందిన అభ్యర్థులు ఈనెల 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను రామచంద్రాపురం ఎంఈఓ కార్యాలయానికి అందజేయాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ ఎంపిక చేయబడుతుందని తెలిపారు. తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనంగా నెలకు రూ.12,500 చెల్లించనున్నట్లు చెప్పారు. ఎంపికైన తాత్కాలిక ఉపాధ్యాయులు ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే నెల 7వ తేదీ వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 8523889992, ఎంఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

### ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181

తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 02 :** సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ ప్రతినిధి కదిలించే వార్తసెంటర్ ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిష్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిష్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చున్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేడు, పోలీసు సహాయము, వైద్య సహాయము మరియు షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు.

# అనంత వెంకటరామిరెడ్డి సవేరా హాస్పిటల్ కు వెళ్లి రంగారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు.



తాడిపత్రి కదిలించే వార్త డిసెంబర్ 02: వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తాడిపత్రి రమేష్ రెడ్డి నాన్న రంగారెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో అనంతపురం నగరంలోని సవేరా హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సవేరా హాస్పిటల్ కు వెళ్లి రంగారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు.

# ఉపాధ్యాయుని పాత్రలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

బోర్డుపై స్వయంగా ఆంగ్లం లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్ గ్రామర్, హిందీ భాషను.. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేసిన కలెక్టర్



బుక్కపట్నం, **కదిలించే వార్త డిసెంబర్ 02:** మంగళవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఉపాధ్యాయుని పాత్రను పోషించారు.

**వివరాల్లోకి వెళితే...**



ప్రభుత్వము చేపట్టిన ప్రాథమిక సాక్షరత మరియు సంఖ్యాజ్ఞానం కార్యక్రమములో భాగంగా మండల ప్రాథమిక పాఠశాల యందు జరుగుతున్న పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. పిల్లలు మొదటగా నేర్చుకోవాల్సిన చదవడం%వ్రాయడం%-%లెక్కలు వంటి మౌలిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. అలాగే పాముదుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10 వతరగతి - విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, గణితము విషయాలలో ప్రశ్నలను అడిగారు. బోర్డుపై స్వయంగా ఆంగ్లం లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్ గ్రామర్, హిందీ భాషను.. విద్యార్థులకు అర్థమయ్యేలా కలెక్టర్ బోధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు పిల్లలు కూడా చక్కగా సమాధానాలను తెలియ జేశారు. ఇంగ్లీషు మరియు గణితంలో మెలుకువలను తెలియజేశారు. లో భాగంగా విద్యార్థులలో విలువల విద్యను పెంపొందించడానికి "విలువల విద్య"అనే పుస్త కములో ని పద్యాలను విద్యార్థి హారికతో చదివించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డీఈవో కృష్ణప్ప, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ నరసింహులు, ప్రధానో పాధ్యాయురాలు వెంకటనరసమ్మ, బుక్కపట్నం 2 గోపాల్ నాయక్, మోహన్ బాబు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సంతకాల సేకరణ



**కదిలించే వార్త డిసెంబర్ 02:** ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కోర్ట్ వద్ద పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ ప్రతులను వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి అందజేశారు.

# మాతృమూర్తి సాకే గంగమ్మ పెద్దకర్మ కార్యక్రమం



శింగనమల **కదిలించే వార్త డిసెంబర్ 02:** శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి శైలజానాథ్ మాతృమూర్తి కీ.శే సాకే గంగమ్మ పెద్దకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి , వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి నివాళులర్పించారు.

# వాట్సాప్ లో వచ్చిన కంప్లైంట్ కి స్పందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.




పుట్టపర్తి నియోజకవర్గం, కదిలించే వార్త, డిసెంబర్ 02 : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం :వాట్సాప్ లో వచ్చిన కంప్లైంట్ కి స్పందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. పుట్టపర్తి చిత్రావతి రోడ్డులో జాయ్ అలుకాస్ సహకారంతో నిర్మించిన సాయి చిల్డ్రన్స్ పార్క్ పరిసరాలు అపరి శుభ్రంగా ఉన్నాయని పుట్టపర్తి నగరవాసులు తనకు వాట్సాప్ లో ఇచ్చిన కంప్లైంట్ కి స్పందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులను రంగంలోకి దింపి పార్క్ పరిసరాలను శుభ్రం చేయించారు. నిత్యం రద్దీగా ఉండే పార్క్ పై నిర్లక్ష్యం వద్దు అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.




# ఉపాధి హామీ ఫామ్ పాండ్లు, డ్రిప్, ఉద్యాన పంటలను విస్తృతంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

అధిక సాంద్రత పద్ధతి ఆధునిక సాంకేతికతతో రైతు ఆదర్శంగా మారిన రాసింపల్లిశా





కొత్తచెరువు కొత్తపల్లి బుక్కపట్నం,**కదిలించే వార్త డిసెంబర్ 02:** మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ కొత్తచెరువు, కొత్తపల్లి, బుక్కపట్నం మండలాలలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫామ్ పాండ్లు, ఉద్యాన పంటలు, డ్రిప్ సదుపాయాలు తదితర కార్యక్రమాలను పరిశీలించి, అమలు పరిస్థితులను రైతులను, అధికారులను తెలుసుకున్నారు. కొత్తచెరువు మండలంలోని నారేపల్లిలో రైతు భాస్కర్ రెడ్డి, కొత్తపల్లి మండలం చిన్నరాయనపల్లిలో రైతు కృష్ణయ్యకు సంబంధించిన ఫామ్ పాండ్లు, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం బుక్కపట్నం మండలం రాసింపల్లి గ్రామంలో రైతు అంచే శ్రీనివాసులు అభివృద్ధి చేసిన అధిక సాంద్రత మామిడి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు శ్రీనివాసులు కలెక్టర్కు వివరిస్తూ... తాను ఎకరాకు 400 మొక్కలు నాటే అధిక సాంద్రత పద్ధతిలో మామిడి సాగు చేస్తున్నట్లు, మొత్తం నాలుగు ఎకరాల్లో 1600 చెట్లు నాటినట్లు తెలిపారు. బంగినపల్లి భౌగోళిక గుర్తింపు రకం, హిమాయత్, ఆల్ఫాన్సు, కేసర్, బెంగుళూరు, సువర్ణరేఖ తదితర రకాల మామిడి చెట్లను సాగు చేస్తున్నట్లు వివరించారు. సేంద్రీయ పద్ధతిలో ఐదేళ్లుగా సాగుచేస్తూ అనేక రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కింద పేర్కొన్న విధంగా అధికారులు కలెక్టర్కు వివరించారు. రైతు అమలు చేస్తున్న ఆధునిక పద్ధతులు: ప్లాస్టిక్ మల్చింగ్ ద్వారా నేలలో నీటి నిల్వ పెంపు, బోర్డో పేస్ట్తో కాండం సంరక్షణ, చెట్లకు గాలి%-%వెలుతురు చక్కగా అందేందుకు వార్షిక కత్తిరింపులు, పండు ఈగ నివారణకు ఫ్రూట్ కవర్లు, ఎకరాకు ఆరు ఫ్రూట్ ఫ్లై ట్రాప్స్, పండ్ల వ్యర్థాలతో (ఉసిరి, కలబంద, ఆరెంజ్ మొదలైనవి) సేంద్రీయ ద్రావణాల తయారీ చేసి డ్రిప్ ద్వారా మొక్కలకు అందించడం లాంటి పద్ధతులు. ఈ రైతు పద్ధతులను ఆదర్శంగా తీసుకుని నారేపల్లి రైతు భాస్కర్ రెడ్డి కూడా నాలుగు ఎకరాల్లో అధిక సాంద్రత మామిడి సాగును ప్రారంభించారని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతికతను, డ్రిప్ సదుపాయాలను ఉపయోగించి పండ్ల తోటలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఉలవ వంటి పచ్చిరొట్టలు, నవధాన్యాలు భూమిలో కలపడం, వర్షపు నీటి కోసం ఇంకుడు గుంతలు నిర్మించడం వంటి చర్యల ద్వారా భూసారం పెరుగుతుందని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ఆర్డీవో సువర్ణ, మండల ఉద్యాన అధికారి నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి నటరాజ్, తాసిల్దార్లు, ఉపాధి హామీ, ఉద్యాన వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విమానాలు నడిపే స్థాయికి వెళ్తున్నాం.. ఇంకా మోసపోతామా..?

స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడులో మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమం

636 సంఘాలలోని 3820 మందికి రూ.32.48కోట్ల రుణాలు అందజేత

మహిళలే కుటుంబాలకు ఆధారంగా మారారు.. ఇంట్లో భర్తల సహకారం కచ్చితంగా ఉండాలన్న సునీత





రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త డిసెంబర్ 02:** ఆటోల దగ్గర నుంచి విమానాలు నడిపే వరకు మహిళలు ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారని ఇలాంటి సమయంలో మనం మోసపోకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో మన డబ్బులు - మన లెక్కలు సమావేశాన్ని నిర్వహించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు వివిధ పథకాల కింద వచ్చిన రుణాలకు సంబంధించి మెగా చెక్కును అందజేశారు. రాప్తాడు మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, డీఆర్డీఏ అధికారులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జండర్ రిసోర్స్ సెంటర్ ని ప్రారంభించారు. మండలంలో ఉన్న 639 సంఘాలకు గాను 3858 సభ్యులకు 32కోట్ల 47లక్షల 50వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా జెండర్ కౌన్సిలింగ్ సెంటర్, మైక్రో ఎంటర్ప్రెనూర్ డెవలప్మెంట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇంతమంది మహిళలు ఇలా బయటకు వచ్చి ఇంత పెద్ద కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే దానికి మొదట బీజం వేసింది ఆనాడు ఎన్టీఆర్, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. ఒకప్పుడు మహిళా సంఘాలను చూసి చాలామంది నవ్వుకున్నారని... ఎగతాళి కూడా చేశారన్నారు. కానీ ఈరోజు వారే



కుటుంబానికి ప్రధాన ఆధారంగా మారుతున్నారన్నారు. ఇంటి పట్టాల దగ్గర నుంచి ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి జరిగినా... అది మహిళల పేరు మీదనే ఉంటుందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మొదటి రోజుతో పోల్చుకుంటే ఈరోజు వరకు ఎంతో ప్రగతి సాధించారన్నారు. అయితే వారికి ఇంత పరిజ్ఞానం ఉన్నా... చాలామంది ఇంకా మోసపోతూనే ఉన్నారన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు వచ్చిన రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తుంటే కొందరు తమ స్వార్థానికి వాడుకుని మోసం చేస్తున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 36 లక్షలు, ఆకుతోటపల్లిలో 32 లక్షల రూపాయలు బ్యాంకులకు చెల్లించకుండా మోసం చేశారన్నారు. వీటిపై కేసులు పెట్టి విచారణ చేస్తే పురుగుల మందు తాగి చస్తామంటూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను మోసం చేసేవారు ఎవరు బాగుపడరని ఎమ్మెల్యే సునీత ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ యాప్ ద్వారా ఎవరు మోసపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. దీనిపై స్వయం సహాయక సంఘాలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సభ్యులు ఎవరు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత యానిమేటర్లు, గ్రూపు లీడర్ల మీద ఉందన్నారు. ప్రస్తుతం బ్యాంకులు అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా తీసుకున్న రుణాలు చెల్లించాలని సూచించారు. ఒకప్పుడు వేలల్లో తీసుకునే రుణాలు ఇప్పుడు కోట్ల రూపాయలకు చేరాయని... ఈ ఘనత మీకు మాత్రమే దక్కుతుందన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యుల సహకారం లేకుండా మనం ఏది సాధించలేమన్నారు. మహిళలు మహారాణులు కావచ్చు కానీ.. భర్తల సహకారం కచ్చితంగా ఉండాలన్నారు. వారి సహకారం ఉంటేనే మనం ఏ రంగంలో అయినా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి మహిళల కోసమే తీసుకొచ్చిందని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. మీకు జరుగుతున్న జరుగుతున్న మంచిని 10 మందికి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుని అక్కడున్న కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. దాదాపుగా క్యాంటీన్ నిర్మాణం పూర్తయిందని ఇక ప్రారంభోత్సవం త్వరలో ఉంటుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

# అన్నమయ్య జిల్లా పోలీసు కుటుంబాలకు ఆరోగ్య భరోసా??

పోలీస్ యూనిట్ వెల్ఫేర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎస్పీ..

మెరుగైన, ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం: జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్..



రాయచోటి, క్రైమ్ ,**కదిలించే వార్త డిసెంబర్ 02:** అన్నమయ్య జిల్లా పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ మంగళవారం ఉదయం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ యూనిట్ వెల్ఫేర్ ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు సంక్షేమమే జిల్లా పోలీసు శాఖకు ప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు.

లక్ష్యం:

**పోలీసు సిబ్బందికి, వారి కుటుంబాలకు నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం.**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "ఈ యూనిట్ వెల్ఫేర్ ఆసుపత్రి కేవలం భవనం కాదు, మా సేవా యోధులకు మరియు వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తీసుకున్న మొదటి ఆరోగ్య భరోసా" అన్నారు. అన్ని రకాల ప్రాథమిక వైద్య సదుపాయాలు, అవసరమైన మందులు ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. తరచుగా ఒత్తిడికి గురయ్యే సిబ్బందికి భవిష్యత్తులో మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్ సేవలు కూడా అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ప్రతి మంగళవారం: జనరల్ డాక్టర్ అందుబాటులో ఉండి సాధారణ వైద్య సేవలు అందిస్తారు. ప్రతి శుక్రవారం: స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉండి ప్రత్యేక చికిత్సలు అందిస్తారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆసుపత్రి ఏర్పాటుకు సహకరించిన డిఎంహెచ్ఓ, రాయచోటి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది మహిళా పోలీసులు హోంగార్డులు



మరియు వారి కుటుంబ సభ్యులు ఈ నూతన ఆసుపత్రి ఏర్పాటు పట్ల అత్యంత హర్షం వ్యక్తం చేస్తూ ఎస్పీ కి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ .యం.వెంకటాద్రి, రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్, డి.లక్ష్మీప్రసాద్, డాక్టర్లు రామరాజు, రాధిక, అబ్దుల్ లతీఫ్, ఏఏఓ జె.త్రినాథసత్యం, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, మహిళా పోలీసులు, హోంగార్డులు మరియు పోలీసు కుటుంబ సభ్యులు ఉన్నారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710